


# విజయభాను

45 వ వార్షికోత్సవం
విజయభాను

విశాఖపట్నం, గురువారం 12-05-2022 VIJAYABHANU DAILY ⁎ VISAKHAPATNAM సంపుటి : 45 సంచిక : 200 పేజీలు : 08 వెల : 1 రూపాయి

# హై అలర్ట్‌గా ఉండాలి



## సీఎం జగన్ అత్యవసర వీడియో కాన్ఫరెన్స్

అమరావతి (విజయభాను న్యూస్) :: తుపాను ప్రభావిత జిల్లాల కలెక్టర్లు, అధికారులతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అత్యవసర వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సహాయక చర్యలపై సమీక్ష జరిపారు. ఇప్పటికే తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్, ఎస్డీఆర్ఎఫ్ బృందాలను జిల్లాలకు ప్రభుత్వం పంపింది. తుపాను నేపథ్యంలో తీసుకోవాల్సిన చర్యలపై సీఎం ఆదేశాలు జారీ చేశారు. తుపాను నేపథ్యంలో హై అలర్ట్‌గా ఉండాలన్నారు. ఇప్పటికే మీకు నిధులు ఇచ్చామని, తుపాను తీరం వెంబడి ప్రయాణిస్తోంది కాబట్టి తీర ప్రాంతాల్లో మరింత అప్రమత్తం అవసరమని" కలెక్టర్లు, అధికారులకు సీఎం సూచించారు.

"కొన్ని ప్రాంతాల్లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉంది. తుపాను బలహీనపడటం ఊరటనిచ్చే అంశం. అయినా ఎక్కడా నిర్లక్ష్యానికి తావు ఉండకూడదు. ప్రజలకు ఎలాంటి ముప్పు రాకుండా చూడాలి. ముంపు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించండి. అవసరమైన చోట సహాయపునరావాస శిబిరాలను తెరవండి. సహాయ

తరువాయి 2లో..



బెంగుళూరులోని టీటీడీ వారి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ మహాసంప్రోక్షణ కార్యక్రమంలో పాల్గొన్న టీటీడీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి, ఆలయ కమిటీ సభ్యులు, ఎమ్మెల్యే మరియు మంత్రి పాల్గొన్నారు.

జగన్ పాలనలో తీవ్ర సంక్షోభంలోకి

## వ్యవసాయ రంగం

: అచ్చెన్నాయుడు



అమరావతి (విజయభాను న్యూస్) : ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ రెడ్డి మూడేళ్ల పాలనలో వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని తెదేపా రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు విమర్శించారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధర లేదని.. అకాల వర్షాలతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల ఆత్మహత్యల్లో ఆంధ్రప్రదేశ్ మూడో స్థానంలో, కౌలు రైతుల ఆత్మహత్యల్లో రెండో స్థానంలో ఉందని అచ్చెన్నాయుడు విమర్శించారు. ఈ నేపథ్యంలో

తరువాయి 2లో..

# పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం

- అనకాపల్లి నియోజకవర్గం లో ఘనంగా ప్రారంభమైన గడప-గడపకు మన ప్రభుత్వం
- అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు
- గ్రామాల్లో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలి

**రాష్ట్ర పరిశ్రమల, మౌలికవసతులు, పెట్టుబడులు, వాణిజ్య , ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్**



అనకాపల్లి జిల్లా/తాళ్లపాలెం (విజయభాను న్యూస్): ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలనుసారం అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అమలు చేస్తూ పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యంగా రాష్ట్ర వ్యాప్తంగా గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపడుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర పరిశ్రమల, మౌలికవసతులు, పెట్టుబడులు, వాణిజ్య , ఐటి శాఖా మంత్రి గుడివాడ అమర్నాథ్ పేర్కొన్నారు. బుధవారం మంత్రి గుడివాడ అమర్నాథ్ ఆధ్వర్యంలో కశింకోట మండలం, తాళ్లపాలెం గ్రామంలో ఘనంగా ప్రారంభమైన గడప-గడపకు మన ప్రభుత్వ కార్యక్రమంలో మంత్రి అమర్నాథ్ మాట్లాడుతూ

మూడేళ్లలో జగనన్న ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ద్వారా ప్రతి కుటుంబానికి ఏ మేరకు లబ్ధి చేకూరిందో ప్రజలకు సమగ్రంగా తెలియజేయాలని కోరారు.

గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా తాళ్లపాలెం గ్రామ సచివాలయాన్ని తనిఖీ చేసి సచివాలయం పరిధిలో అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధి అందజేయాలన్నారు. అర్హులైన వారు ఏ ఒక్కరు మిస్ కావడానికి వీలు లేదని, అర్హత కలిగిన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల లబ్ధి చేకూర్చాలని సూచించారు. సచివాలయంలో అందిస్తున్న సేవల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ప్రభుత్వ సంక్షేమ పథకాలకు సంబంధించి అర్హులైన లబ్ధిదారుల జాబితాను, అన్ని రకాల సంక్షేమ పథకాల

తరువాయి 2లో..

# 'నారాయణ' అరెస్ట్‌తో ఎగిరెగిరి పడుతున్న బాబు

- అసని తుపానుపై అధికారులకు దిశానిర్దేశం చేసిన సీఎం జగన్
- రాష్ట్రంలో గ్రామీణ రోడ్లకు మహర్ధశ
- ప్రజారోగ్యానికి పెద్దపీట-2022-23 సంవత్సరానికి రూ.650 కోట్ల అదనపు నిధులు
- ట్విట్టర్ వేదికగా ఎంపీ(రాజ్యసభ) విజయసాయిరెడ్డి

విశాఖపట్నం (విజయభాను న్యూస్): లక్షలాది మంది పిల్లల జీవితాలతో ఆడుకున్న లీకు వీరుడు నారాయణను అరెస్ట్ చేస్తే చంద్రబాబు ఎగిరెగిరి పడుతున్నాడని, పేపర్ల లీకును 'సేవ'గా గుర్తించి పద్మశ్రీ ఇవ్వాలా బాబూ అంటూ చంద్రబాబుపై రాజ్యసభ సభ్యులు, వైకాపా జాతీయ ప్రధాన కార్యదర్శి విజయసాయిరెడ్డి మండిపడ్డారు. బుధవారం ట్విట్టర్ వేదికగా పలు అంశాలు వెల్లడించారు. ర్యాంకుల కోసం రేయింబవళ్లు నారాయణ యాజమాన్యం పెట్టే వత్తిళ్లను తట్టుకోలేక ఆత్మహత్యలకు పాల్పడ్డ విద్యార్థులు, వారి తల్లితండ్రుల ఆక్రందనలు వినబడలేదా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు అండతో అతిపెద్ద ఎడ్యుకేషన్ మాఫియాను సృష్టించినందుకే ఎమ్మెల్సీ ఇచ్చి ఆయనను మంత్రిని చేసారని గుర్తుచేశారు. అసని తుపాను దృష్ట్యా తీసుకోవాల్సిన చర్యలపై సీఎం జగన్ అధికారులకు ఆదేశాలు జారీ చేశారని, నిధులు కూడా యుద్ధ ప్రాతిపదికన అందించడం జరిగిందని, తీర ప్రాంతాల్లో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సీఎం సూచించారని తెలిపారు. అవసరమైన చోట సహాయ, పునరావాస శిబిరాలు ఏర్పాటు చేయాలని అధికారులను దిశానిర్దేశం చేసారని శిబిరాలకు వచ్చే వ్యక్తికి రూ.1000, కుటుంబానికి రూ.2 వేల చొప్పున అందించాలని సీఎం అధికారులను ఆదేశించారని అన్నారు. రాష్ట్రంలో గ్రామీణ రోడ్లకు సీఎం జగన్ మహర్ధశను తీసుకొచ్చారని గత మూడేళ్లలో 3,705 కిలోమీటర్ల పొడవున కొత్తగా తారు రోడ్లు వేశారని, ఇవి కాకుండా 6,113 కి.మీ. మేర రోడ్లు నిర్మాణంలో ఉన్నాయని అన్నారు. పూర్తయిన, నిర్మాణ దశలో ఉన్న రోడ్లు పోను మిగిలిన వాటికి కూడా రూ.1,072.72 కోట్లతో పూర్తి స్థాయి



మరమ్మతులు చేపట్టేందుకు ఇప్పటికే ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందని తెలిపారు. ప్రజారోగ్యానికి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని, వైద్య, ఆరోగ్య శాఖలోని ప్రజారోగ్య, సంక్షేమ విభాగానికి 2022-23 సంవత్సరానికి రూ.650 కోట్ల అదనపు నిధులు కేటాయించడం జరిగిందని, ఈ నిధులు మందుల కొనుగోలు, ఇతర సౌకర్యాల కల్పనకు వినియోగించనున్నారని పేర్కొన్నారు.



# ఆస్తి, ప్రాణ నష్టం కలగకుండా చర్యలు చేపట్టండి

## త్రాగునీరు, నిత్యావసర సరుకులు సిద్ధం చేసుకోవాలి






శ్రీకాకుళం, : అసని తుఫాన్ ప్రభావం దృష్ట్యా ఎటువంటి ప్రాణ,ఆస్తి నష్టం కలగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.యస్. జగన్మోహన్ రెడ్డి కలెక్టర్లను ఆదేశించారు. బుధవారం అసని తుఫాన్ పై ముఖ్య మంత్రి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లా కలెక్టర్ శ్రీకేష్ లాఠకర్, జాయింట్ కలెక్టర్ ఎం విజయ సునీత, సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ రాధిక, జిల్లా రెవెన్యూ అధికారి రాజేశ్వరి పాల్గొన్నారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం విలేకరులతో కలెక్టర్ మాట్లాడుతూ రానున్న అసని తుఫాన్ ను ఎదుర్కోవడానికి యంత్రాంగాన్ని అప్రమత్తం చేశామన్నారు. తీర ప్రాంత మండలాల్లో మత్స్యకారులు చేపల వేటకు వెళ్లకుండా దండోరా వేయించడం జరిగిందన్నారు. అన్ని శాఖల అధికారులు ఎప్పటికప్పుడు తుఫాను ప్రభావిత ప్రాంతాల్లో ప్రజలను అప్రమత్తం చేయాలని యంత్రాంగానికి ఆదేశించామని తెలిపారు. జిల్లా,మండల,గ్రామ స్థాయి అధికారులు , సిబ్బంది అందరూ అందుబాటులోనే ఉన్నారని తెలిపారు. జిల్లా కేంద్రంలో తుఫాన్ కంట్రోల్ రూమ్ ని ఏర్పాటు చేశామని 08942-240557 నెంబర్ కు అత్యవసర సమయంలో ఫోన్ చేయాలని తెలిపారు. అలాగే తీర ప్రాంత మండలాలలో తుఫాన్ కంట్రోల్ రూమ్స్ ఏర్పటు చేయడం జరిగిందన్నారు. మండల స్థాయి అధికారులు వాలంటీర్ల సేవలను వినియోగించు కావాలన్నారు. జిల్లాలో 21 తుఫాన్ షెల్టర్లు ఏర్పాటు చేయడం జరిగిందని అందులో 721 మంది లోతట్టు ప్రాంతాల ప్రజలను, వృద్ధులను తరలించడం జరిగిందన్నారు. తుఫాన్ షెల్టర్లను లోతట్టు ప్రాంతాల ప్రజలు, వయోవృద్ధులు వినియోగించుకోవాలన్నారు. అవసరమైన సామగ్రి సిద్ధం చేసుకోవాలని తాసీల్దార్లకు సూచించారు. వైద్య-ఆరోగ్య శాఖ, విద్యుత్ శాఖ, రహదారులు భవనాల శాఖ, ఎస్.ఇ. ఆర్.డబ్ల్యూ. ఎస్ అధికారులు సిబ్బంది ఖచ్చితంగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. వైద్య ఆరోగ్య శాఖ అధికారులు అవసరమైన మందులను సిద్ధం చేసుకోవాలని, విద్యుత్ శాఖ అధికారులు కరంట్ స్థంబాలు ఇతర సామగ్రితో తుఫాన్ ప్రభావిత మండలాలలో సిద్ధంగా ఉన్నారన్నారు. జిల్లా లో 108 వాహనాలు, ఎన్.డి.ఆర్.ఎఫ్, ఎస్.టి.ఆర్. ఎఫ్ బృందాలను సిద్ధంగా ఉన్నాయని వివరించారు. జనరేటర్ల ను అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని తాసీల్దార్ల ను ఆదేశించినట్లు చెప్పారు. అసని తుఫాన్ ను ఎదుర్కోవడానికి జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉందని, ముందస్తు ఏర్పాట్లు చేస్తున్నామని ప్రజలు భయపడకుండా జాగ్రత్తగా ఇళ్ళల్లోనే ఉండాలని తెలిపారు.

శ్రీకాకుళం జిల్లా సంతబొమ్మాళి మండలం ఎం.సున్నాపల్లి సముద్రం రేవుకు వింతైన రథం మంగళవారం కొట్టుకు వచ్చిందని, అసని తుఫాన్ ప్రభావంతో బంగారు రంగు గల రథం, తీరానికి చేరుకుందని, తీరప్రాంతంలో ఈ రథం పూర్తి భద్రత కల్పించడం జరిగిందన్నారు. మండల తహశీల్దార్, సబ్ ఇన్స్పెక్టర్ పరిశీలిస్తున్నారని తెలిపారు. వారి నుంచి నివేదికలు వచ్చిన తరువాత ప్రభుత్వానికి నివేదిస్తామని వివరించారు.

మొదటి పేజీ తరువాయి

# హై అలర్ట్‌గా ఉండాలి

శిబిరాలకు తరలించిన ఒక వ్యక్తికి రూ.వెయ్యి, కుటుంబానికి రూ.2వేల చొప్పున ఇవ్వండి. సహాయ శిబిరాల్లో మంచి సౌకర్యాలు ఏర్పాటు చేయండి. జనరేటర్లు, జేసీబీలు.. ఇవన్నీకూడా సిద్ధంచేసుకోండి. కమ్యూనికేషన్ వ్యవస్థకు అంతరాయం ఏర్పడితే వెంటనే చర్యలు తీసుకోవాలని" సీఎం అన్నారు.

"తుపాను బాధితుల పట్ల మానవతా దృక్పథంతో వ్యవహరించండి. వారికి ఎలాంటి కష్టం వచ్చినా వెంటనే ఆదుకోవాలి. పరిహారం ఇచ్చే విషయంలో ఎలాంటి సంకోచాలు పెట్టుకోవద్దు. సెంట్రల్ హెల్ప్ లైన్‌తో పాటు, జిల్లాల వారీగా హెల్ప్‌లైన్ నంబర్లు సమర్థవంతగా పనిచేసేలా చూడాలి. వచ్చే కాల్స్ పట్ల వెంటనే స్పందించండి. ఈ నంబర్లకు బాగా ప్రచారం కల్పించాలని" సీఎం పేర్కొన్నారు.

**ఆ జిల్లాల్లో భారీ వర్షాలు..**

అసని తుపాను ప్రభావంతో విశాఖ, తుర్పుగోదావరి, పశ్చిమగోదావరి, గుంటూరు, కృష్ణా జిల్లాలలో భారీ వర్షాలు పడనున్నాయి. విశాఖపై అసని తుపాన్ ప్రభావం ఎక్కువగా ఉంది. లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు హెచ్చరించారు. ఏపీ తీర ప్రాంతాల్లో ఎన్డీఆర్ఎఫ్ బృందాలను మొహరించారు. తీర ప్రాంత మండలాల్లో ప్రత్యేక కంట్రోల్ రూమ్‌లను ఏర్పాటు చేశారు. మత్స్యకారులను వేటకు వెళ్లొద్దని హెచ్చరించారు. మరోవైపు పలువురు మంత్రులు అసని తుపాను ప్రభారంపై ఎప్పటికప్పుడు వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు. సహాయక చర్యల కోసం సిద్ధంగా ఉండాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.

**కంట్రోల్ రూమ్ నంబర్లు**

కాకినాడ కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 18004253077
కాకినాడ ఆర్డీవో ఆఫీస్ కంట్రోల్ రూమ్ నంబర్: 0884-2368100
శ్రీకాకుళం: 08942-240557
తూర్పు గోదావరి: 8885425365
ఏలూరు కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 18002331077
విజయనగరం: 08922-236947
పార్వతీపురం మన్యం: 7286881293
మచిలీపట్నం కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 08672 252572
మచిలీపట్నం ఆర్డీవో ఆఫీస్ కంట్రోల్ రూమ్ నంబర్: 08672 252486
బాపట్ల కంట్రోల్ రూమ్ నంబర్: 8712655878, 8712655881
ఎన్టీఆర్ జిల్లా కలెక్టరేట్ కంట్రోల్ రూమ్ నంబర్: 90103 13920
విశాఖ: 0891-2590100,102
అనకాపల్లి: 7730939383

# జివిఎంసి పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్ష

## - విశాఖ నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో చేపడుతున్న పలు అభివృద్ధి పనుల పురోగతిపై జివిఎంసి ఇంజనీరింగ్ అధికారులతో నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి సమీక్షించారు. బుధవారం ఆమె జివిఎంసి ప్రధాన కార్యాలయం ఆమె చాంబర్లో జివిఎంసి పర్యవేక్షక ఇంజనీర్లు, కార్యనిర్వాహక ఇంజనీర్లతో గత రెండు సంవత్సరాలలో జరుగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. నగరంలో జరుగుతున్న స్మార్ట్ సిటీ అభివృద్ధి పనులుతో పాటు రోడ్లు, కాలువలు, గెడ్డల ఆధునీకరణ, అర్బన్ హెల్త్ ప్రైమరీ సెంటర్లు, కళ్యాణ మండపాల నిర్మాణం, స్మశాన వాటిక అభివృద్ధి పనులు, పార్కుల ఆధునీకరణ, త్రాగునీరు, మురుగునీటి శుద్ధి తదితర అంశాలపై జోన్-3కి సంబంధించి వార్డుల వారీగా అడిగి తెలుసుకున్నారు. విశాఖ నగరం పర్యాటక కేంద్రంగా ఎంతో అభివృద్ధి చెందుతున్న దృష్ట్యా ఇతర ప్రాంతాల నుండి పర్యాటకలును ఆకర్షించే విధంగా నగరంలో ప్రస్తుతం అమలవుతున్న సుందరీకరణ పనులను వేగవంతం చేసి పూర్తిచేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. నగరంలో త్రాగు నీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారించి, నగర ప్రజలకు త్రాగునీటికి ఎటువంటి ఇబ్బంది రాకుండా చర్యలు చేపట్టాలని, వర్షాలు పడుతున్న దృష్ట్యా గెడ్డలలో వ్యర్థాలు పేరుకుపోకుండా యుద్ధ ప్రాతిపదికన ఆ వ్యర్థాలను తొలగించి, మురుగు వర్షపు నీరు సాఫీగా పోయే విధంగా చూడాలన్నారు. ఎస్.టి.పి ద్వారా శుద్ధి చేసిన మురుగు నీటిని మొక్కలకు, పరిశ్రమకు వినియోగించే విధంగా చూడాలని అధికారులను ఆదేశించారు.

# పార్టీని ప్రజలకు మరింత చేరువ చేయడమే లక్ష్యం



పోస్టర్లను సచివాలయంలో ప్రదర్శించాలన్నారు.

సచివాలయం పరిధిలో ఎంత మంది లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలు అందించడం జరిగింది, ఇంకా ఎంత మంది అర్హులైన లబ్ధిదారులకు పథకాలను అందించాల్సి ఉంది తదితర వివరాలను సిద్ధంగా ఉంచుకోవాలన్నారు. ఈ సందర్భంగా మంత్రివ అమర్నాథ్ సచివాలయం పరిధిలో ఫించన్లను అందరికి అందించారా లేదా అంటూ ఆరా తీశారు. అనంతరం మంత్రి రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామంలో నెలకొన్న సమస్యలను వెంటనే పరిష్కరించేలా చూడాలని సూచించారు.

గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమనికి విచ్చేసిన మంత్రి గుడివాడ అమర్నాధ్ కి ప్రజలు బ్రహ్మరథం పట్టారు. తమకు అందుతున్న పథకాలకు హర్షం వ్యక్తం చేస్తూ ముఖ్యమంత్రి కి కృతేజ్ఞతలు తెలియజేసారు.

ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి దంతులూరి దిలీప్ కుమార్, కశింకోట జడ్పీటిసి దంతులూరి శ్రీధర్ రాజు, కశింకోట మండల పార్టీ ప్రెసిడెంట్ గొల్లవిల్లి శ్రీనివాసరావు, కశింకోట ప్రజా పరిషత్ అధ్యక్షుడు కలగా లక్ష్మి గున్నాయనాయుడు, అనకాపల్లి ప్రజా పరిషత్ అధ్యక్షుడు గొర్లి సూరిబాబు, రాష్ట్ర యువజన విభాగ కార్యదర్శి పలక రవి, తాళ్లపాలెం ఎంపీటీసీ లగిశెట్టి భవాని గణేష్, అద్దంకి సతీష్,, గ్రామ సర్పంచులు పార్టీ నాయకులు సచివాలయ సిబ్బంది వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# హిడెన్ స్ప్రౌట్స్‌లో గీతం ఎన్ఎస్ఎస్ శిబిరం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :స్థానిక ఎమ్‌విపి కోలనీలోని హిడెన్ స్ప్రౌట్స్ పాఠశాలలో గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ బిజినెస్‌కు చెందిన జాతీయ సేవా పథకం (ఎన్ఎస్ఎస్) వలంటీర్ల ఆధ్వర్యంలో ప్రత్యేక శిభిరాన్ని బుధవారం తేది: 11-05-2022న నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ షంషుద్దీన్ షేక్ ఆధ్వర్యంలో గీతం ఎన్ఎస్ఎస్ వలంటీర్లు పాఠశాల విద్యార్థులకు ఆరోగ్యరక్షణ-పోషకాహరంపై అవగాహన కల్పించారు. విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులను అందజేశారు. పాఠశాల విద్యార్థులకు పోషకాహరం, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో గీతం స్కూల్ ఆఫ్ బిజినెస్ పి.జి.కోర్సుల డైరక్టర్ ప్రొఫెసర్ మంజుశ్రీ, పాఠశాల వ్యవస్థాపకులు కె.శ్రీనివాసరావు, పాల్గొని ఎన్ఎస్ఎస్ వలంటీర్ల సేవా భావాన్ని అభినందించారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులు అందజేసిన- స్పీకర్ తమ్మినేని

ఆమదాలవలస (బూర్జ) : బూర్జ మండలం అల్లెన గ్రామానికి చెందిన పాగిరి గణేష్ ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడిన ఆయనకి ముఖ్యమంత్రి సహాయనిధి నుండి మూడు లక్షల రూపాయల చెక్కును ఆంధ్రప్రదేశ్ శాసన సభాపతి తమ్మినేని సీతారాం చేతులమీదుగా అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నెన నాగేశ్వరరావు, జెడ్ పి టి సి బేజ్జి పురాపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు ఖండపు గోవిందరావు, వైస్ ఎంపీపీ లు బుడుమురు సూర్యారావు,కరణం కృష్ణమనాయుడు, డిసిఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు తదితరులు పాల్గొన్నారు

## గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని

# విజయవంతం చేయండి

### - స్పీకర్ తమ్మినేని సీతారాం




ఆమదాలవలస : బూర్జ మండలం పెద్ద పేట ఆర్ట్స్ స్వచ్ఛంద సంస్థ వద్ద జరిగిన సమావేశంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంపై నాయకులకు కార్యకర్తలకు దిశానిర్దేశం చేసిన ఆంధ్రప్రదేశ్ శాసనసభాపతి తమ్మినేని సీతారాం ఈ సందర్భంగా స్పీకర్ తమ్మినేని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు అదేవిధంగా అర్హత ఉండి పథకం అందని వారిని గుర్తించాలని వారికి పథకం అందే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. అర్హత ఉండి పథకం అందకుండా అర్హుడు కి అన్యాయం జరిగితే ఎవర్ని క్షమించమని కుంటి సాకులు చెప్పే అధికారులపై తగిన చర్యలు తీసుకుంటామని స్పీకర్ తమ్మినేని హెచ్చరించారు అందేవిధంగా చూడాలని ఆయన కోరారు. అదేవిధంగా బూర్జ మండలంలో గురువారం జరగనున్న గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ప్రభుత్వం అందిస్తున్న పథకాలను ప్రజలకు తెలియజేయాలని కార్యకర్తలు నాయకులు ఈ కార్యక్రమానికి సన్నద్ధం కావాలని ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ ప్రతినిధి కర్నేన నాగేశ్వరరావు, జెడ్పీటిసి బేజ్జీపురపు రామారావు, మండల పార్టీ అధ్యక్షులు రాష్ట్ర ఔట్సోర్సింగ్ డైరెక్టర్ ఖందపు గోవిందరావు, వైస్ ఎంపీపీ కరణం కృష్ణ నాయుడు, బుడుమూరు సూర్యారావు,డీసీఎంఎస్ డైరెక్టర్ జల్లు బలరాం నాయుడు మరియు వైఎస్సార్ పార్టీ సర్పంచులు, ఎంపీటీసీలు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## జగన్ పాలనలో తీవ్ర సంక్షోభంలోకి వ్యవసాయ రంగం

రాష్ట్రంలోని అన్నదాతలకు అండగా నిలబడేందుకు తెదేపా ఆధ్వర్యంలో రైతు కోసం తెలుగుదేశం' పేరుతో కమిటీ ఏర్పాటు చేసినట్లు అచ్చెన్నాయుడు ప్రకటించారు. అకాల వర్షాలతో పంట నష్టపోయిన ప్రాంతాల్లో ఈ కమిటీ పర్యటించి రైతులకు న్యాయం జరిగే వరకు పోరాడుతుందని వెల్లడించారు. తెదేపా నేతలు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాలవ శ్రీనివాసులు, ప్రత్తిపాటి పుల్లారావు, జ్యోతుల నెహ్రూ, ధూళిపాళ్ల నరేంద్ర, నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, బీసీ జనార్థన్ రెడ్డి, కూన రవికుమార్, తెలుగు రైతు అధ్యక్షుడు మర్రెడ్డి శ్రీనివాసరెడ్డిని సభ్యులుగా నియమించినట్లు అచ్చెన్నాయుడు వెల్లడించారు.

# రేపు శ్రీ నూకాంబిక అమ్మవారి శిఖర ప్రతిష్ట మహోత్సవం



దేవరాపల్లి, (విజయభాను న్యూస్) : మండలంలోని నాగయ్యపేట గ్రామంలో ఈ నెల 13న శ్రీ నూకాంబిక అమ్మవారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం అత్యంత వైభవంగా జరుగుతుందని ఆ గ్రామ ప్రజలు ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం సాయంత్రం నాలుగు గంటల నుండి విఘ్నేశ్వర పూజ, పుణ్యాహవాచనం, పంచగవ్య ఆరాధన దీక్ష ధారణ, కంకణ దారణ, తిరువీధోత్సవం, మండపారాధనలు, సకల దేవత శాంతి హోమము జరుగుతుందన్నారు. 13న శుక్రవారం ఉదయం 9.21 నిమిషాలకు శ్రీ నూకాంబిక అమ్మవారి ఆలయ శిఖర ప్రతిష్ట, సకల దేవతా పూజలు హోమాలు, దిష్టి కుంభం, ఆవు దర్శనం, దర్భ దర్శనం, యంత్ర ప్రతిష్ట, సర్వ దర్శనాలు శిఖర ప్రతిష్ట, పూర్ణాహుతి కంకణ విసర్జన , పండిత సత్కారము, ప్రసాద వితరణ జరుగుతుందన్నారు. 13న ఉదయం 6 గంటల నుండి కొరువాడ గ్రామం వారిచే కోలాట కార్యక్రమం, దాసు గారి మనవడి చే బయటో భజన కార్యక్రమం అత్యంత వైభ వంగా జరుగుతుందని అన్నారు. జంపా సత్యం వారి చే సన్నాయి మేళం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న సమారాధన కార్యక్రమం జరుగుతుందని గ్రామ ప్రజలు తెలిపారు.

# పూడిమడక తీరాన్ని పరిశీలించిన జిల్లా అధికారులు



అచ్యుతాపురం (విజయ భాను న్యూస్) : పూడిమడక తీర ప్రాంతాన్ని అనకాపల్లి జిల్లా కలెక్టర్ రవి సుభాష్ జిల్లా ఎస్పి గౌతమ్ సాలితో పాటు ఆర్డిఒ చిన్ని కృష్ణ, మండల అధికారులు పరిశీలించారు. ఆసానీ తుఫాన్ కారణంగా మత్స్యకారులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా పటిష్ఠమైన జాగ్రత్తలు తీసు కున్నట్లు వారు తెలిపారు. మత్స్యకారులు వేటకు వెళ్ళకుండా ముందస్తుగా దండోరా వేయించి అప్రమత్తం చేయించా రన్నారు. శిథిలా వస్థలో ఉన్న ఇల్లు, రేకుల సెడ్లలో ఉన్నవారు తుఫాన్ బిల్డింగ్‌లో ఆశ్రమం పొందాలన్నారు. వారికి ఆహార సదుపాయాలు, మౌలిక వసతులు కల్పించామన్నారు. 24 గంటలు అధికారులంతా తుఫాన్ ప్రభావిత ప్రాంతాల్లో అందుబాటులో ఉంటారన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్ఆర్ఒ రాంబాయి, ఎమ్‌పిడిఒ నిర్మలా దేవి, ఎస్ఐ ఉపేంద్ర, వైద్యాధికారిణి అలేఖ్య, మెరైన్ ఎస్ఐ మళ్ళేశ్వర్రావు, సూపరిండెంట్ కృష్ణ, డిటి లక్ష్మయ్య అధిక సంఖ్యలో అధికార సిబ్బంది పాల్గొన్నారు.

# విభాగాలను పరిశీలించిన వీసీ ప్రసాద రెడ్డి

## - మౌళిక వసతుల కల్పనకు ప్రాధాన్యం
## - ఇంజనీరింగ్ అధికారులకు దిశానిర్ధేశం



ఆంధ్రవిశ్వవిద్యాలయం (విజయ భాను న్యూస్) : ఆంధ్ర విశ్వ విద్యాలయం సైన్స్ కళాశాల పరిధిలో స్టాటస్టిక్స్, గణిత శాస్త్ర విభాగాలను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విభాగాలలో విద్యార్థుల సంఖ్య, మౌళిక వసతులు తదితర అంశాలను విభాగాధిపతులను అడిగి తెలుసు కున్నారు. ఈ సందర్భంగా

ఇంజనీరింగ్ అధికారులకు దిశా నిర్ధేశం చేశారు. ప్రతీ విభాగంలో విద్యార్థినుల సంఖ్య పెరుగుతున్న నేపధ్యంలో ప్రత్యేకంగా వారికి రెస్ట్ రూమ్, అదనపు టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని ఆదేశించారు. విద్యార్థుల సంఖ్యకు తగి నట్టుగా టాయిలెట్స్ సంఖ్యను పెంపుదల చేయాలన్నారు. రెండు వారాలలో పనులు పూర్తి చేయాలని ఇంజనీరింగ్ విభాగ అధికారులకు స్పష్టం చేశారు. భవనాలపై చెట్లు వాలిపోయి భవనం దెబ్బతింటోందని గుర్తించారు. పారిశుధ్య, బ్యూటిఫికేషన్ విభాగంతో సమన్వం చేసి చెట్లకు ప్రూనింగ్ చేయాలని, భవనాలపై పడుతున్న కొమ్మలను తొలగించాలని సూచించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య కె.శ్రీనివాస రావు, విభాగాధిపతులు ఆచార్య బి.మునిస్వామి, నానాజి రావు, టి.షారోన్ రాజు, వజీర్ మహ్మద్, యూనివర్సిటీ ఇంజనీర్ శంకర రావు తదితరులు పాల్గొన్నారు.

# డైట్ లో జాతీయ టెక్నాలజీ దినోత్సవం




భీమునిపట్నం (విజయ భాను న్యూస్) : సాంకేతికతను పునికిపుచ్చు కున్న అధ్యాపకులు, ఉపా ధ్యాయులు విద్యార్థులు అధ్భుత ఫలితాలు సాధించ గలుగుతారని రాష్ట్ర విద్యా శిక్షణా పరశోధనా సంస్థ డైరెక్టర్ డా.బి.ప్రతాపరెడ్డి అన్నారు. స్థానిక డైట్ లో జరిగిన జాతీయ టెక్నాలజీ దినోత్సవంలో ముఖ్య అతిధిగా వర్చువల్ విధానంలో పాల్గొని ప్రసంగించారు. నిత్యజీవితంలో టెక్నాలజీ ఉపయోగించ కుండా జీవించలేని పరిస్థితులు నెలకొన్నాయని ప్రతీ వృత్తిలో సాంకేతికత ప్రభావం అధికంగా ఉందని అందుచేత ఉపాధ్యా యులు, విద్యార్థులు సాంకేతిక నైపుణ్యం అలవరచుకోవడం, వినియోగించడంలో చురుకిగా ఉండాలని ఆయన అన్నారుఈ సందర్భంగా దినోత్సవ లోగోను ఆవిష్కరించారు.డైట్ ప్రిన్సిపాల్ మాణిక్యంనాయుడు మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్తు సాంకేతిక నైపుణ్యంపైనే ఆధారపడి ఉందన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ఎల్.సుధాకర్ మాట్లాడుతూ

విద్యారంగంలో సాంకేతికలో విశేష కృషిచేసిన ఉపాద్యాయులను ఉద హరిస్తూ, వారిని అభినందించారు. సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు ఎ.గౌరీశంకర్ రావు, గొట్టేటి రవి, బి.వి రామలక్ష్మి, రవికళ, లావణ్య ,నాగేశ్వర్రావు, త్రినాధరావు తదితరులు పాల్గొన్నారు,

# యాదవ సంఘం కన్వీనర్ గా భరణికాన సాయినాథరావు ఏకగ్రీవ ఎన్నిక



సబ్బవరం (విజయభాను న్యూస్) : అనకాపల్లి జిల్లా యాదవ సంఘం కన్వీనర్ గా సబ్బవరం మండలానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త ,టిడిపి సీనియర్ నాయకులు, రాష్ట్ర టిడిపి వాణిజ్య విభాగ కార్యదర్శి భరణికాన బాబురావు (సాయినాథరావు) ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనకాపల్లిలోని మంగళవారం జిల్లా యాదవ సంఘం నాయకులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో అఖిల భారత యాదవ మహాసభరాష్ట్ర అధ్యక్షులు లాగా వెంగల్ రావు యాదవ్ ,జాతీయ ఉపాధ్యక్షులు అన్నా రామచంద్ర యాదవ్, జాతీయ ఉపాధ్యక్షులు రామారావు యాదవ్ ,రాష్ట్ర అడిషనల్ సెక్రటరీ గొంప అప్పారావు సమక్షంలో జిల్లా యాదవ సంఘం కన్వీనర్ గా భరణికాన బాబురావు (సాయినాధరావు )ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ఈ మేరకు అఖిల భారత యాదవ మహా సభ రాష్ట్ర అధ్యక్షులు లాగా వెంగల్ రావు మంగళవారం నియామక పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా యాదవ సంఘం కన్వీనర్ భరణికాన బాబురావు (సాయినాధరావు) కి అనకాపల్లి జిల్లా యాదవ సంఘం నాయకులు, మండలాల యాదవ సంఘ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

# ముత్యాలమ్మపాలెం సముద్రతీరాన్ని సందర్శించిన డిఎస్‌పి





పరవాడ (విజయభాను న్యూస్): అసాని తుపాన్ దృష్ట్యా బుధవారం పరవాడ మండలము ముత్యాలమ్మపాలెం సముద్దతీరాన్ని అనకాపల్లి డిఎస్ పి బి.సునీల్ సందర్శించారు. మత్సకారులు చేపలువేటకు వెళ్ళకుండా పలుసూచినలు జారీచేస్తూ, మత్సకారులు అందరూ అప్రమత్తంగా ఉండాలానీ సూచించారు. ఈ కార్యక్రమంలో..

పరవాడ ఎస్ రమేష్ ,ఎమ్మార్వో బివిరాణి,ఇఒఅర్డి పద్మజ,ముత్యాలమ్మపాలెం సర్పంచ్ చింతకాయల సుజాతముత్యాలు, ఎంపిటిసిఅర్జిల్లి రవిదేవి,అమ్మోరు అధికారులు తథితర్లు పాల్గోన్నారు.

# రాతి చెరువు 'టిడ్కో' హౌసింగ్ ను పరిశీలించిన జివిఎంసి కమిషనర్ జి.లక్ష్మీశ





విశాఖపట్నం (విజయభాను న్యూస్) : పెందుర్తి లోని రాతి చెరువు "టిడ్కో" హౌసింగ్‌బ్లాక్ లను జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ బుధవారం అధికారులతోకలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నిర్మాణంపూర్తయిన ఇళ్లకు విద్యుత్తు, త్రాగునీరు కల్పనతో పాటు ఆ ప్రాంతంలోరోడ్లు, కాలువలు, పచ్చదనాన్ని పెంపొందించాలని పర్యవేక్షక ఇంజి నీరుని ఆదేశించారు. జూన్ 30వ తేదీలోగా అన్ని సదుపాయాలతో ఇళ్ల నిర్మాణంపూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉండాలని అందుకురిజిస్ట్రేషన్, బ్యాంకు లింకేజీ తదితర పనులు పూర్తిచేసి పట్టాలను లబ్ధిదారులకు అందించేందుకు సిద్ధంగా ఉండాలన్నారు. నిర్మాణం పూర్తయినఇళ్లకు పట్టాలు ఇస్తే సరిపోదని, వారు నివాసయోగ్యంగా ఉండే విధంగామౌలిక వసతులు కల్పించిననాడే వారు ఆ ప్రాంతంలో నివసిస్తారని అందుకు తగినవిధంగా మౌలిక వసతులు కల్పించాలని ఆదేశించారు. ఈ పర్యటనలో జోనల్ కమిషనర్ చక్రవర్తి, టిడ్కో ఇంజి నీరింగ్ అధికారులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం



అల్లూరి సీతారామరాజు జిల్లా.(విజయభాను) ముంచింగిపుట్టు మండలలో బీజేపీ జిల్లా అధ్యక్షులు పాంగి రాజరావు,జిల్లా ఇంచార్జ్ పి. పరాశరాం రాజు, మండల అధ్యక్షులు లక్ష్మణ్ రావు ఆధ్వర్యంలో పెదబయలు, ముంచింగిపుట్టు ప్రధాన కూడలి వద్ద బీజేపీ జెండా ఆవిష్కరణ, తరవాత ముంచింగిపుట్టు వీధిలో బైక్ ర్యాలీ మరియు బహిరంగ సభ జరిగింది. ఈ సభకు ముఖ్యతిధిగా శ్రీ పి వి ఎన్ మాధవ్ ఉత్తరాంధ్ర ఎమ్మెల్సీ మరియు బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గారు పాల్గొన్నారు. ఆయన సభ ఉధ్యేశించి మాట్లాడుతూ మన రాష్ట్ర ప్రభుత్వం పరిపాలన అత్యవ్యస్థంగా ఉన్నది అన్నారు. అలాగే పాడేరు డివిజన్ కు ప్రధాన మంత్రి అవాస్ యోజన పథకం ద్వారా 10,700 ఇల్లులు మంజూరు అయినది తెలియజేయడం జరిగింది. ప్రతి గ్రామానికి ఇంటికి ప్రధానమంత్రి జల్ జీవన్ మిషిన్ ద్వారా మంచి నీటి కుళాయిలు ఇవ్వడం జరుగుతుందాని మరియు పాడేరుకు మెడికల్ కాలేజీ కొరకు 300 కోట్లు కేంద్ర ప్రభుత్వ ఇవ్వడం జరిగింది. అని తెలిపారు.అనంతరం వైసీపీ ,టీడీపీ పార్టీ నుండి బీజేపీ పార్టీలోకి 50 మంది నాయకులు చేర్చడమైనది.ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యదర్శి మట్టం. శాంత కుమారి, బీజేపీ రాష్ట్ర గిరిజన మోర్చా అధ్యక్షులు కురుసా ఉమా మహేశ్వరరావు, ఉత్తరాంధ్ర జోనల్ గిరిజన మోర్చా ఇంచార్జ్ కురుసా రాజరావు,జిల్లా యువ మోర్చా ఇంచార్జి పెనుమాక రవి కుమార్, జిల్లా ప్రధాన కార్యదర్శి సల్లా రామకృష్ణా, జిల్లా ఉపాధ్య క్షులు సరభ వేమనబాబు, జిల్లా యువ మోర్చా అధ్యక్షులు లకే భాస్కర్,జిల్లా మహిళా మోర్చా అధ్యక్షులుతాంగుల, సత్యవతి,పెదబయలు మండల అధ్యక్షులు సింహాచలం,రాష్ట్ర నాయకులు ,జిల్లా నాయకులు మరియు మండల కార్యకర్తలు అత్యధిక పాల్గొన్నారు.



# విజయభాను సంపాదకీయం

## పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు

భారతీయత అంటే భిన్న సంస్కృతుల, తాత్త్విక ధారల సమ్మేళనం, సహజీవనం అనేది మాజీ ప్రధాని పీవీ నరసింహారావు ప్రబోధం. 'మహాయాన సంప్రదాయాలలో విగ్రహారాధన, అవతారతత్వం, పునర్జన్మవాదం లాంటి హిందూ మత భావాలు చోటుచేసుకున్నవి. ఆదిశంకరుల గురువైన గౌడపాదాచార్యులు బౌద్ధ సంప్రదాయంచే ప్రభావితులైనట్లుగా చెప్పబడుట సువిదితాంశమే. ఆయన బుద్ధుడిని హైందవావతారంగా గుర్తించి ప్రస్తుతించారు... బౌద్ధ, జైన, హిందూ సంస్కృతీ సంప్రదాయాలు, ఆచార వ్యవహారాలు చిరకాల సహజీవనం జరిపి ఎన్నెన్నో ఆదానప్రదానాలకు లోనైనవి.. ఆదిశంకరుల అనంతర కాలంలో బౌద్ధ జైనమతాలు రక్తపాత రహితంగా హిందూమత సంప్రదాయాలతో సమరసమైపోవడం కూడా ఒక అద్భుతావహ అనుభవము. అలాగే ఇస్లాం, క్రీస్తు, పారశీక మతాలు భారతీయతను సంతరించుకున్నవి... భాషా, ప్రాంత, మతమూలకమైన భావ వైవిధ్యాన్ని సమన్వయపరచి జాతీయ సమైక్యతలో వినియోగపడే దిశలో వాటిని మలుచుకునే ప్రక్రియ ఈ దేశానికి అనాది నుండి అలవడిందే' అని పీవీ వివరించారు. 'అనేక చారిత్రకాంశాలపై భిన్నాభిప్రాయాలున్నాయి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు... సింధులోయకు చెందే హరప్పా మొహంజదారో సంస్కృతి ద్రావిడులకు చెందినదా, ఆర్యులదా అంటూ వాదవివాదాలిప్పటికీ కొనసాగుతున్నవి' అని వివరిస్తూ- భారతీయ ప్రాచీనాంశాలపై విస్తృత పరిశోధనలు జరగాలని పీవీ సూచించారు.

మానస సరోవర యాత్ర తొలి బృందంలో పీవీ నరసింహారావు సోదరుడు మనోహర్‌రావు కూడా ఉన్నారు. ఈ పర్యటన అనంతరం ఆయన రాసిన 'కైలాస దర్శనం' పుస్తకానికి పీవీ రాసిన ముందు మాట.. కైలాస మానస సరోవర యాత్రను గురించిన ఈ గ్రంథంలో భారతీయ ప్రాచీన సంస్కృతికి చెందిన కొన్ని ముఖ్యాంశాల వివరణకు పూనుకొనడం జరిగింది. హిమాలయ మేరు పర్వతాలు, గంగా, యమునా, సింధూ నదులు, హిందూ దేవీ దేవతా గాథలకు చెందే పలు ప్రదేశాలు, అనేక ఋషుల ఆశ్రమ కేంద్రాలు, హిమాచల పరిసరాలలోని ఎన్నో పవిత్ర స్థలాలు పేర్కొనబడ్డాయి. వైదిక సంస్కృతి, జైన, బౌద్ధ సంస్కృతి, పౌరాణిక సంస్కృతి అనే మూడు శాఖలు కూడా భారతదేశానికి చెందినవే. ఈ మూడు సంస్కృతులు కూడా విశ్వవ్యాప్తంగా ప్రభావం వేసినవి. మానవ నాగరికతా వ్యాప్తికి అసాధారణ పాత్ర వహించినవి. ఆర్యులు మధ్య ఆసియా నుంచి భారతదేశానికి వలస వచ్చారనియు భారతీయ ఆదివాసులైన ద్రావిడులపై ఆధిపత్యం వహించారనియు కొందరు చరిత్రకారులు భావిస్తున్నారు. మరికొందరు అలా కాక ఆర్యవైదిక సంస్కృతి ఆది నుంచి భారతదేశానికి చెందియున్నదేనని అభిప్రాయపడుతున్నారు. ఈ సుదీర్ఘ వివాదంపై ఇతోధిక పరిశోధన కావలసి వుంది.

గత రెండు శతాబ్దాలలో పాశ్చాత్య విద్వాంసుల ఆధిక్యత మన విజ్ఞాన విద్యారంగాలలో విరివిగా కొనసాగినది. ఆ ప్రభావం నేటికీ కొనసాగుతూనే ఉంది. విదేశీ పరిపాలనలో, సంస్కృతీ విజ్ఞానరంగాలలో కొన్ని నియంతృత్వ ధోరణులు అమలైనవి. దివ్య జ్ఞాన సమాజానికి చెందిన మేడం బ్లావెట్స్కీ, అనీ బిసెంటు, మిస్టర్ జడ్జిలాంటి వారు తమకు విశ్వాంతరాళాల నుంచి కుతుమి, మోర్యాయనే (బౌద్ధ) దివ్యాత్మల నుంచి దివ్య సందేశాలు వస్తుంటాయని చెపితే, నిజమే కాబోలుననుకొని విశ్వసించినవారు అనేకులున్నారు. తుదకు అదంతా బూటకమని కీ.శే.జిడ్డు కృష్ణమూర్తిగారు ఖండించిన విషయం సువిదితాంశమే. బ్రిటీషు హయాంలో ఇలాంటి ఉదంతాలు అనేకం జరిగినవి.

## అభివృద్ధిని వివరిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం - కె కె రాజు




సీతమ్మధార (విజయభాను న్యూస్): రాష్ట్ర ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు అమలు, ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి గారు అధికారం చేపట్టిన నాటి నుండి నేటి వరకు చేపట్టిన అభివృద్ధి పనులను స్థానిక ప్రజలకు వివరిస్తూ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం చేపట్టనున్నట్లు విశాఖ ఉత్తర నియోజకవర్గం సమన్వయకర్త రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు పేర్కొన్నారు. ఈమేరకు విశాఖ ఉత్తర నియోజకవర్గం పార్టీ కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్‌రెడ్డి అధికారం చేపట్టి సంక్షేమ అభివృద్ధి ధ్యేయంగా వెనుకబడిన తరగతుల ఆర్థిక స్వావలంబన విద్య, ఉపాధి అరోగ్యం, జీవన ప్రమాణాలు మెరుగుపరుస్తూ గాంధీజి కలలు కన్న స్వరాజ్యం స్థాపనకు ముఖ్యమంత్రి కృషి చేస్తున్నారని అన్నారు. పరిపాలన వికేంద్రీకరణ తోనే అభివృద్ధి సాధ్యమని భావించిన ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సచివాలయ వ్యవస్థ ను స్థాపించి నాంది పలికారని అన్నారు. గత ప్రభుత్వ హయాంలో దశాబ్దాలుగా అన్ని వనరులు ఉన్నా ఉత్తరాంధ్ర ఎటువంటి అభివృద్ధికి నోచుకోలేదని ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధికారం చేపట్టిన అనంతరం విశాఖను రాజధానిగా పరిపాలన రాజధానిగా ప్రకటించారని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టిన అనంతరం నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలరని , రెండేళ్లుగా కోవిడ్ వ్యాప్తిలో సైతం సంక్షేమ పథకాలు అమలు చేస్తూ సమర్థవంతమైన పాలన అందించారని కొనియాడారు. కోవిడ్ వ్యాప్తిలో ఎప్పటికప్పుడు అధికారులను అప్రమత్తం చేస్తూ వ్యాక్సినేషన్ ప్రక్రియ తో పాటుగా కోవిడ్ బారిన పడిన వారికి నాణ్యమైన వైద్యం అందించారని అన్నారు.

ముఖ్యంగా మహిళా సాధికారత, విద్య, ఉపాధి తదితర వాటిపై దృష్టి సారించి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సుపరిపాలన అందిస్తున్నారని అన్నారు. సమావేశంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు పలువురు కార్పొరేటర్ లతోపాటుగా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## "టిడ్కో" హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియ వేగవంతం చేయండి

### - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం, (విజయభాను న్యూస్): "టిడ్కో" హౌసింగ్ రిజిస్ట్రేషన్ ప్రక్రియను వేగవంతం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన జివిఎంసి అదనపు కమిషనర్ వై. శ్రీనివాసరావు, అందరు జోనల్ కమిషనర్లు, డిపిఒలు, ఏపిడిలుతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ "టిడ్కో" హౌసింగ్ రిజిస్ట్రేషన్, బ్యాంక్ లింకేజీ పనులు మందకొడిగా సాగుతున్నాయని ఆగ్రహం వ్యక్తం చేశారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నిర్మాణం పూర్తయిన ఇండ్లకు ఎప్పటికప్పుడు లబ్ధిదారులను ఏకంచేసి రిజిస్ట్రేషన్, బ్యాంకు లోన్ ప్రక్రియ పూర్తి చేయించాలని ఆదేశించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రతిష్టాత్మకంగా "టిడ్కో" హౌసింగ్ పై దృష్టి సారించి ఉన్నారని, అందుకు తగిన విధంగా లబ్ధిదారుల ఎంపిక, వారి రిజిస్ట్రేషన్, బ్యాంకు లింకేజ్ లపై అలసత్వం ప్రదర్శించకుండా పూర్తి చేయాలన్నారు. నగరంలో మొత్తం 24192 "టిడ్కో" హౌసింగ్ పనులు జరుగుతున్నాయని, వాటన్నింటికి బ్యాంకు లోన్సు, రిజిస్ట్రేషన్ చేయించేందుకు జోనల్ కమిషనర్లు, డిపిఓ, ఏపిడిలు ఎప్పటికప్పుడు టీమ్ ల వారీగా సిబ్బందిని ఏర్పాటు చేసుకొని రిజిస్ట్రేషన్ వేగవంతం చేయాలన్నారు. అనంతరం "గడపగడపకు మన ప్రభుత్వం" కార్యక్రమమునకు శాసనసభ్యులు వస్తున్నందున వార్డు సచివాలయ కార్యదర్శులందరూ డ్రెస్ కోడ్ తో, అన్ని పథకాల పూర్తి వివరాలతో, సంబంధిత వాలంటీర్లతో సిద్ధంగా ఉండాలని ఆదేశించారు.

## మండలంలోని ప్రతి పంచాయతీ రెవిన్యూ అధికారులందరూ మీ హెడ్ క్వార్టర్స్‌లో వుండాలి : తహశీల్దార్



అనంతగిరి(విజయభాను న్యూస్): ఏమైన అవాంచనీయ సంఘటనలు జరిగితే వెంటనే తహసీల్దార్ కార్యాలయం నకు పోన్ చేయాలి లేదా అత్యవసరము గా రిపోర్తు తీసుకొని రావాలి.

ప్రసాంతి... రామన్న... సౌజన్య... మరియు జలపాతాలు సరియా... కటికి... తాడిగుడ కి ఎవరిని అనుమతించకుడ దు. అర్జంటుగా క్లోజ్ చేయాలి. వి.అర్.ఏ లను వుంచాలి.

ఇది కలెక్టరు, పి.ఓ. మరియు సబ్ కలెక్టరు వుత్తర్వులు. అని అనంతగిరి మండలం తహసీల్దార్, ఎమ్, వెంకట వరప్రసాద్ పత్రికలకు తెలియపరిచారు.

## పంచాంగం

మాసం :వైశాఖ; తిథి : ఏకాదశి ప.3.11; ఉత్తర సా.4.21; రా.వ.12.46ల 2.22 | గురువారం 12-05-2022

a **మేషం** : శ్రీవారు, శ్రీమతి వైఖరి ఉల్లాసం కలిగిస్తుంది. విలువైన వస్తువుల కొనుగోళ్ళ నిమిత్రం ధనం బాగా ఖర్చు చేశారు. ఆస్తుల క్రయ విక్రయాలకు సంబంధించి అగ్రిమెంట్లు వాయిదా వేసుకోవాల్సి వస్తుంది. వాహనం ఇతరులకు ఇచ్చే విషయంలో లౌక్యంగా వ్యవహరించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

b **వృషభం** :కుటుంబ విషయాలపై దృష్టి సారిస్తారు. మీ యత్నాలు గుంభనంగా సాగించాలి. ఇంటా ఒయటా మీ మాట చెల్లుబాటు కాగలదు. కొబ్బరి, పండ్లు, పువ్వులు, చిరు వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. ఓర్పుతో సర్దుకు పోవటానికి యత్నించండి. బంధువులు, సోదరుల మధ్య ఆత్మీయతలు నెలకొంటారు.

c **మిథునం** : బ్యాంకు డిపాజిట్లు దీర్ఘకాలిక పెట్టుబడులు అనుకూలం. కొత్త పనులు చేపట్టకుండా ప్రస్తుతం చేస్తున్న వాటిపైనే శ్రద్ధ వహించండి. స్థిరచరాస్తుల విషయంలో ఒక నిర్ణయానికి వస్తారు. కిట్టని వారు మిమ్ములను తప్పుదారి పట్టించేందుకు యత్నిస్తారు. విద్యార్థినులకు ప్రేమ వ్యవహారాల్లో చుక్కెదురవుతుంది.

d **కర్కాటకం** : ఆర్థిక లావాదేవీలు, వ్యవహార ఒప్పందాల్లో జాగ్రత్త అవసరం. పోటీ పరీక్షలు, ఇంటర్వ్యూలలో అనుకూల ఫలితాలు సాధిస్తారు. బంధువులతో తగాదాలు ఒత్తిడి తప్పవు. ఒక స్థిరాస్తి కొనుగోలుకు అడ్డంకులు తొలగిపోగలవు. వస్త్ర వ్యాపారులు పనివారలను ఓ కంట కనిపెట్టుకుని ఉండటం శ్రేయస్కరం.

e **సింహం** : తలపెట్టిన కార్యక్రమాలు ఆలస్యంగా సాగుతాయి. ఉద్యోగస్థులు సమర్థవంతంగా పనిచేసి అధికారులను మెప్పిస్తారు. విద్యార్థునలు ప్రేమ వ్యవహారాలకు దూరంగా ఉండటం మంచిది. కోర్టు వ్యవహారాలు మీరు కోరుకున్నట్లుగానే వాయిదా పడతాయి. నిరుద్యోగులు వచ్చిన అవకాశాన్ని తక్షణం వినియోగించుకోవాలి.

f **కన్య** : పెద్దలుగా మీ బాధ్యతలు నిర్వహిస్తారు. సభలు, సమావేశాల్లో హుందాగా వ్యవహరించి అందరినీ ఆకట్టుకుంటారు. ఎప్పుటి నుంచి వాయిదా పడుతున్న పనులు పునఃప్రారంభమవుతాయి. హామీలు, చెక్కుల జారీల్లో ఏకాగ్రత వహించండి. ఉద్యోగ రీత్యాదూర ప్రయాణాలు వాయిదా వేయాల్సి వస్తుంది.

g **తుల** : కళల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఇచ్చిపుచ్చుకొనే వ్యవహారాలు, రిజిస్ట్రేషన్లు అనుకూలిస్తాయి. ఉద్యోగస్తులకు బరువు బాధ్యతలు అధికం కావడంతో శ్రమాధిక్యత తప్పదు. ఆలయ సందర్శనాల్లో ఇబ్బందులు తప్పవు. ఏకాంతం కోసం చేయు ప్రయత్నాలు ఫలిస్తాయి. స్త్రీలకు స్వీయ ఆర్జన పట్ల ఆసక్తి, తగు ప్రోత్సాహం లభిస్తుంది.

h **వృశ్చికం** : ఆర్థిక విషయాల్లో ప్రణాళికాబద్ధంగా వ్యవహరిస్తారు. ఉపాధ్యాయులకు, మార్కెటింగ్ రంగాల వారికి ఒత్తిడి అధికమవుతుంది. కాంట్రాక్టర్లకు ఇప్పటి వరకు వాయిదా పడుతున్న పనులు పునః ప్రారంభం కాగలవు. మీ సమర్థత, నిజాయితీలకు ప్రభుత్వము నుంచి మంచి గుర్తిపు, రాణింపు లభిస్తుంది.

i **ధనుస్సు** : వ్యాపారాల్లో ఆటుపోట్లను ధైర్యం ఎదుర్కొని లాభాల బాటలో నడిపిస్తారు. పలుకుబడి కలిగిన వ్యక్తుల సహకారం లభిస్తుంది. విద్యార్థులకు వేడుకలకు వేడుకలలో హడావుడి, చురుకుతనం అధికమవుతాయి. వైద్యులకు శస్త్ర చికిత్సల సమయంలో ఓర్పు, ఏకాగ్రత చాలా ముఖ్యం. ఉపాధ్యాయులకు మంచి గుర్తింపు లభిస్తుంది.

j **మకరం** : దైవ సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని అందరినీ ఆకట్టుకుంటారు. విద్యార్థులు బజారు తినుబండారాలు భుజించడం వల్ల అస్వస్థతకు లోనవుతారు. భార్యాభర్తల మధ్య అవగాహనాలోపం వల్ల సమస్యలు తలెత్తుతాయి. మీ కళత్ర మొండి వైఖరి మీకు ఎంతో ఆందోళన కలిగిస్తుంది.

k **కుంభం** : కొబ్బరి, పండ్లు, పూల వ్యాపారులకు లాభదాయకంగా ఉంటుంది. శత్రువుల సైతం ఆకట్టుకుని ముందుకు సాగుతారు. దూర ప్రయాణాల్లో వస్తువుల పట్ల మెళకువ అవసరం. రావలసిన బకాయిలు సకాలంలో అందిన ధనం ఏమాత్రం నిల్వ చేయలేరు. గృహోపకరణాలు కొనుగోలు చేస్తారు.

k **మీనం** :దైవ పుణ్య కార్యక్రమాల పట్ల ఆసక్తి పెరుగుతుంది. ఉత్తర ప్రత్యుత్తరాలు సంతృప్తిని ఇస్తాయి. రుణాలు తీర్చడానికి చేయు యత్నాలు వాయిదా పడతాయి. ముఖ్యమైన పనులు మీరే చేసుకోవడం మంచిది. రాజకీయాల్లోని వారికి శత్రువులు అధికమవుతున్నారని గమనించండి. బంధువుల రాక కొంత అసౌకర్యం కలిగిస్తుంది.

## సంపదలను ప్రసాదించే శివుడు

### సంకీర్తన




జీవితాన్ని ఆర్థిక పరిస్థితి ఎంతగానో ప్రభావితం చేస్తుంది. అన్ని ఆనందాలు .. సంతోషాలు ఆర్థిక పరిస్థితితో ముడిపడి లేకపోయినా, అది చూపించే ప్రభావం ఎక్కువగానే ఉంటుంది. అవసరాలు .. ఆపదల బారినుంచి బయటపడటానికి ఆర్థిక పరిస్థితి బాగా ఉండవలసిందే. అలాంటి పరిస్థితుల్లో ఆయురారోగ్యాలతో పాటు ప్రతి ఒక్కరూ సంపదలను కూడా భగవంతుడిని కోరుతుంటారు.

ఇలా సంపదలను పొందాలనుకున్నవాళ్లు, పరమ శివుడిని పూజించడం వలన ఫలితం ఉం టుందని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబు తున్నాయి. సోమవారం పరమ శివుడికిఅత్యంత ప్రీతికరమైన రోజు. ఈ రోజున స్వామివారిని మారేడు దళాలతోను .. శంఖు పుష్పాలతోను పూజించడం వలన, సంపదలు చేకూరు తాయని ఆధ్యాత్మిక గ్రంథాలు స్పష్టం చేస్తున్నాయి. అందువలన ఆర్థికపరమైన ఇబ్బందుల నుంచి బయటపడాలనుకునేవాళ్లు, సదాశివుడిని ఈ రీతిగా పూజించి ఆయన అనుగ్రహాన్ని పొందవచ్చు.

### ఆపదలు తొలగించే అమ్మవారు

శక్తి స్వరూపిణి అయిన అమ్మవారు ఏ రూపంలో వున్నా .. ఏ పేరుతో కొలవబడుతూ వున్నా అమ్మ ప్రేమతో అనుగ్రహిస్తూనే ఉంటుంది. అందువల్లనే అమ్మవారి ఆలయాలు ఎక్కడ వున్నా భక్తులతో నిత్యం సందడిగా కనిపిస్తూనే ఉంటాయి. అమ్మవారిని పూజించడం వలన సౌభాగ్యం నిలుస్తుందని ..

సంపదలు కలుగుతాయని భక్తులు విశ్వసిస్తుంటారు.

ఇక అమ్మవారు ఆవిర్భవించిన 'అష్టమి' తిథి రోజున ఆ తల్లిని పూజించడం మరింత మంచిదని ఆధ్యాత్మిక గ్రంథాలు చెబుతున్నాయి.

అష్టమి రోజున అమ్మవారిని పూజించడం వలన .. పారాయణం చేయడం వలన .. ఆ రోజున 8 రకాల వంటకాలు నైవేద్యంగా సమ ర్పించడం వలన విశేషమైన ఫలితాలు కలుగుతాయి. ముఖ్యంగా అనారోగ్యాలు .. ఆపదలు దరిచేరవు. జీవితాన్ని అనారోగ్యాలు .. ఆపదలు అతలాకుతలం చేస్తుంటాయి.

అందువలన అలాంటి గండాల బారిన పడకుండా అష్టమి రోజున అమ్మవారిని ఆరాధిస్తూ ఉండాలి.



# సత్యదేవుని సన్నిధిలో అలరించిన నృత్య ప్రదర్శన



అన్నవరం (విజయభాను న్యూస్) : కళ్యాణ మహోత్సవం సందర్భంగా కూచిపూడి సంస్కృతీ కార్యక్రమాలు శ్రీ రాజా వెంకట రామరాయ కళామందిరం లో నృత్య ప్రదర్శన శ్రీ సాయి కళానికేతన్ రాగిణి కూచి పూడి నాట్య మండలి ఆధ్వర్యంలో అన్నవరం సత్య దేవుని సన్నిధిలో బుధవారం నృత్య ప్రదర్శన ఘనంగా నిర్వహించారు. అన్నవరం దేవస్థానం కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు.ఈ మేరకు భక్తులు వచ్చి ప్రదర్శనను తిలకించారు. నృత్య ప్రదర్శనలో భాగంగా తొలుతగా జ్యోతి ప్రజ్వ లన కార్య క్రమం అనంతరం వచ్చిన భక్తులు స్వామి వారి దర్శనానంతరం నృత్య ప్రదర్శ నను తిల కించారు. వచ్చిన భక్తులకు నృత్య ప్రదర్శన ఆహ్లాదపరిచాయి వివిధ ఆధ్యాత్మిక గీతాలతో భక్తులను అలరింప జేసిన ప్రదర్శనను అందరూ కొని యాడారు. కార్యక్రమంలో భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# యోగా దినోత్సవ కార్యక్రమాల పోస్టర్ విడుదల

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి




పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న వీసీ ప్రసాద రెడ్డి

ఏయూ (విజయభాను న్యూస్) : ఆంధ్రవిశ్వవిద్యాలయం యోగ చైతన్య కేంద్రం ఆధ్వర్యంలో అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న నెల రోజుల కార్యక్రమాల పోస్టర్‌ను వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి బుధవారం తన కార్యాలయంలో ఆవిష్కరించారు. జూన్ 21న నిర్వహభించే అంతర్జాతీయ యోగా దినోత్సవానికి సన్నాహ కంగా యోగా కేంద్రం ఆధ్వర్యంలో ప్రత్యేక ప్రసంగాలు, వర్క్‌షాప్‌లు, పోటీలు, యోగా క్యాంప్‌లను నిర్వహిస్తున్నారు. నగర వాసులకు యోగాను మరింత చేరువ చేయడంతో పాటు, యోగా ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేసే విధంగా విభిన్న కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతోందన్నారు. కార్యక్రమంలో యోగా కేంద్రం సంచాలకులు ఆచార్య ఓ.ఎస్.ఆర్.యు భానుకుమార్, విభాగాధిపతి ఆచార్య కె.రమేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా శ్రీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



భీమునిపట్నం (విజయభాను న్యూస్) : శ్రీ కన్యకా పరమేశ్వరి దేవాలయంలో బుధవారం అమ్మ వారి జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. దేవస్థానం చైర్మన్ బొండా నరసింహమూర్తి అధ్వర్యంలో అమ్మవారికి అబి షేకాలు, పూజలు నిర్వహించారు అమ్మ వారిని విశేషంగా అలంకరించారు. ఈ కార్య క్రమంలో స్థానిక ఆర్యవైశ్యులు అధికసంఖ్య లో పాల్గొన్నారు.

# సంగివలస ఎన్ఆర్ఐ ఆసుపత్రిలో వైద్యులు ఆధునిక చికిత్స



భీమునిపట్నం(విజయభాను న్యూస్) : : జీ వి ఎం సీ రెండవ వార్డ్ సంగివలస ఎన్ ఆర్ ఐ హాస్పటల్ లో ఆరోగ్య శ్రీ కార్డు తో సకాలంలో గుండె పూర్తిగా బ్లాక్ అయిన వ్యక్తికి వైద్యులు ఆధునిక వైద్యం అందజేసారని ఆసుపత్రి వర్గాలు తెలియజేసారు. విజయనగరం జిల్లా పూసపాటిరేగకు చెందిన జి. సూరయ్య అనే వృద్ధుడు కి తల తిరగడం తో ఆసుపత్రి చేరాడు. ఆయనను ఛీఫ్ కార్డియాలజిస్ట్ ఎల్.కిరణ్ కుమార్ రెడ్డి ఇసిజి ద్వారా పరీక్షించి ఆయనకు గుండె పూర్తిగా బ్లాక్ అయినట్లు గుర్తించారు. అదేవిధంగా గుండె నిమిషానికి కేవలం 32 సార్లు కొట్టుకోవడం గమనిం చిన డాక్టర్ ఫేషెంట్ కు టిపిఐ అమర్చడంతో పాటు సిఏజి టెస్ట్ ను కూడా చేసారు.

అంతే కాకుండా ఫేషెంట్ కు ఏంజియో చేయగా గుండె కుడిపక్క రక్తనాళం మూసు కుపోవడం జరిగిందని.దాంతో వాటిని ఓపెన్ చేసి 2 స్టంట్ లు అమర్చామని అయినా కూడా గుండె 30 సార్లు కొట్టుకోవడంతో పిపిఐ అమర్చామని ప్రస్తుతం ఆయన ఆరోగ్యం మెరుగుపడినట్లు వైద్యులు చెప్పారు.

ఈ సందర్భంగా వైద్యులు మాట్లాడుతూ అనీల్ నీరుకొండ ఆసుపత్రిలో అన్ని రకాల గుండె జబ్బులకు ఆధునాతన చికిత్స సదుపాయం కూడా ఉందని, ఆరోగ్య శ్రీ ద్వారా చికిత్స చేస్తున్నామని చెప్పారు.

# ఘనంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం మెయిన్ రోడ్ లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి వేడుకలు ఆర్యవైశ్య సంఘ సభ్యుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా వేకువజామున ఆలయ అర్చకులు మూలవిరాట్టు అమ్మవారికి పంచామృత సహిత వివిధ రకముల అభిషేకము నిర్వహించి తదుపరి 6 గంటలకు విఘ్నేశ్వర పూజ, అమ్మవారికి మండపారాధన, ప్రత్యేక పూజలు నిర్వహించారు అనంతరం అమ్మవారిని సర్వాంగ సుందరంగా అలంకరించి పల్లకిలో ఆశీను లు గావించి గ్రామ సేవ కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సేవ లో 102 కలశములతో మహిళలు ఊరేగింపులో పాల్గొన్నారు.తదనంతరం 10 గంటలకు అమ్మవారికి కుంకుమపూజ, లలిత హోమం నిర్వహించి 11 గంటలకు పూర్ణాహుతి గావించారు.ఈ కార్యక్రమంలో స్థానిక ఆర్యవైశ్య సంఘ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

# సింహాద్రి ఎన్టీపిసి గర్ల్ ఎంపవర్‌మెంట్ మిషన్ ప్రారంభం



పరవాడ (విజయభాను న్యూస్): ఎన్టీపిసి సింహాద్రి సూపర్ థర్మల్ పవర్ ప్లాంట్ యొక్క గ్రూప్ జనరల్ మేనేజర్ జీసిచౌక్స్ 5వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులకు ప్రత్యేకంగా రూపొం దించిన శిక్షణా కార్యక్రమాన్ని అందిం చడానికి బాలికా సాధికారత మిషన్ (జిఇఎమ్) ను ప్రారంభించారు, ఎన్టీపిసి టౌన్‌షిప్ దీపాంజలి నగర్‌లో సోమవారం బి.రామారావు, సిజిఎమ్ (ఎఫ్ ఐ ఎన్ గొవిందరాజన్ -జిజిఎమ్ (సిఎండ్ ఎమ్) మరియు అర్ కె జాహాజిఎమ్ (ఒఅండ్ ఎమ్) సమక్షంలో జరిగాయి.ఈ సందర్భంగా జి సి చౌక్ మాట్లాడుతూ ఈ కార్యక్రమం యొక్క ప్రాముఖ్య తను నొక్కి చెప్పారు మరియు ఈ ప్రతిష్టాత్మకమైన మరియు అత్యంత ఉపయోగకరమైన రెసిడెన్షియల్ వర్క్‌షాప్‌లో పాల్గొనడానికి వారి వార్డులను ప్రోత్సహించినందుకు తల్లిదండ్రు లందరినీ అభినం దించారు. జిఇఎమ్, దాని సియస్ అర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కార్యాచరణలో భాగంగా చేపట్టిన ఎన్టీపిసి యొక్క ఒక ప్రత్యేక చొరవచూపారు. సింహాద్రి పరిసర ప్రాంతాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో 5వ తరగతి ఉత్తీర్ణత సాధించిన 120 మంది విద్యార్థుల కోసం నాలుగు వారాల రెసిడెన్షియల్ వర్క్‌షాప్ కార్యక్రమంనిర్వహించారు.ఈకార్యక్రమం ప్రారంభంలో రూమా డీఇ శార్మాఎజిఎమ్ హెచ్ అర్ ఎన్టీపీసి సింహాద్రి సభకు స్వాగతం పలికి, సామాజిక, భావోద్వేగ మరియు ఆలోచనా నైపుణ్యాలను పెంపొందిం చడంలో బాలికా-బాలికలను పెంపొందించడం మరియు సాధికారత కల్పించడం విద్యావ్యవస్థకు అవసరమని అన్నారు.28 రోజులపాటు జరిగే ఈ కార్యక్రమానికి పరవాడ, పెదగంట్యాడ మండలాల్లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో టాపర్లను ఎంపిక చేసినట్లు ఆమె తెలిపారు. పాల్గొనేవారికి ఎగ్జిక్యూటివ్ ట్రైనీల హాస్టల్‌లో వసతి కల్పిస్తారు. బాలికల భద్రత కోసం సీసీ కెమెరాలతో కూడిన కంట్రోల్ రూంను కూడా ఏర్పాటు చేశారు. బిపిఎల్ బాలికల విద్యార్థులను శక్తివంతం చేసేందుకు యోగా, సాఫ్ట్ స్కిల్స్, క్రీడలలో శిక్షణఅందించారు. 120 మంది బాలికలు కళలు, క్రీడలు, యోగా, నృత్యం, సంగీతం కంప్యూటర్ విద్య మరియు సివిల్ డిఫెన్స్‌లో తరగతులతో సహా వివిధ రకాల పాఠ్యేతర కార్యకలాపాలకు లోనవుతారు, ఇవన్నీ వ్యక్తిత్వ సమగ్ర వికాసాన్ని లక్ష్యంగా చేసుకుంటాయి. వీరిలో 120 మంది బాలికలు, 10 మంది టాపర్‌లను ఎంపిక చేసి సంబంధిత ఎన్టీపిసి టౌన్‌షిప్‌లో నడుస్తున్న పాఠశాలల్లో ప్రవేశం కల్పిస్తారు. దీనికి అదనంగా, ఎంపికైన ఈ బాలికల విద్యకు అయ్యే మొత్తం ఖర్చు కూడా ఎన్టీపిసి ద్వారానే భరిస్తుంది అన్నారు. పై ప్రోగ్రామ్‌కు డిఎల్ సి ప్రెసిడెంట్‌తో పాటు టీమ్ డిఎల్ సి , సింహాద్రి మరియు యుఎస్ ఎస్ సి విపిసి సిపిజి మరియు పిపిడినుండి వచ్చిన జిఎమ్ లు యూనియన్ మరియు అసోసియేషన్‌ల ప్రతినిధులతో పాటు తథితర్లు పాల్గొన్నారు.

# ప్రాధాన్యత భవనాలు త్వరితగతిన పూర్తి చెయ్యండి

## - త్వరలోనే బిల్లులు చెల్లింపులు

## - భవన నిర్మాణాలకు లక్ష్యం నిర్ధేశం ఐటిడిఎ పిఓ రోణంకి గోపాలకృష్ణ



అల్లూరిజిల్లా. (విజయభాను) పాడేరు : ప్రభుత్వ ప్రాధాన్యత భవనాలను త్వరిత గతిన పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో రోణంకి గోపాలకృష్ణ ఆదేశం చారు. బుధవారం ఐటిడిఏ సమావేశ మందిరంలో గిరిజన సంక్షేమ శాఖ పంచాయతీరాజ్ రహ దారులు భవనాల శాఖ ల ఇంజ నీరింగ్ అధికారులతో నిర్మాణపు పనులు చేస్తున్న కాంట్రాక్టర్లతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు భరోసా కేంద్రాలు గ్రామ సచివాలయం భవనాలు అంగన్వాడీ కేంద్రాలు కనెక్ట్ పాడేరు లో నిర్మిస్తున్న రహదారి పనులు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాడు నేడు, రెండవ విడత మనబడి నాడు నేడు పనుల పురోగతిపై ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భవన నిర్మాణాలకు రాష్ట్ర ప్రభుత్వం త్వరలోనే నిధులు విడుదల చేస్తుందని అన్నారు. కాంట్రాక్టర్ల సమస్యలను సావధానంగా విన్నారు. పెండింగ్ నిర్మాణాలను ఆన్లైన్లో నమోదు చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. రహదారులు భవనాల శాఖ ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల నాడు నేడు ఈ నెల ఆఖరు నాటికి పూర్తి చేయాలని ఆదేశించారు. చింతపల్లి సీలేరు రోడ్డు పనులకు లక్ష్యాన్ని నిర్దేశించారు. నిర్ధేశించిన సమయానికి పనులు పూర్తి చేయాలని స్పష్టం చేశారు. గ్రామ సచివాలయం భవనాలు రైతు భరోసా కేంద్రాలు అంగన్వాడీ భవనాలు నిర్మాణాలకు ముఖ్యమంత్రి స్పందన సమావేశంలో లక్ష్యాలు నిర్దేశించారని ఆ మేరకు నిర్మాణపు పనులు పూర్తి చేయాలని సూచించారు. నిర్మాణాలు పూర్తి చేసిన భవనాలను సంబంధిత శాఖలకు అప్పగించాలని అన్నారు. పురోగతిలో ఉన్న భవనాలను వేగంగా పూర్తి చేయాలన్నారు. జామి గూడ రోడ్డు పనులను జూన్ నెలాఖరు నాటికి పూర్తి చేయాలని స్పష్టం చేశారు.ఎస్ సి ఏ, సి సి డి పి పనులు పూర్తి చేయాలని సూచించారు.

మనబడి నాడు నేడు రెండవ విడత పనులకు సంబంధించి ఈ టెండర్ ను వెంటనే విడుదల చేయాలని విశాఖపట్నం ఏ పి సి డి ఈ వో లనూ ఫోన్ లో ఆదేశించారు. మిషన్ కనెక్ట్ పాడేరు పనులు ఏకలవ్య పాఠశాలల నిర్మాణ పనులను లక్షల మేరకు పూర్తి చేయాలని గిరిజన సంక్షేమ శాఖ ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో గిరిజన సంక్షేమ శాఖ ఈ ఈ లు లు డి వి ఆర్ ఎం రాజు కె.వేణుగోపాల్ రహదారులు భవనాల శాఖ ఈ ఈ పి బాలసుందర్ బాబు పంచాయతీరాజ్ ఈ ఈ లావణ్య కుమార్ పి ఐ టి యు ఈ ఈ శ్రీనివాసరావు డి ఇ లు ఏ ఏ ఈ లు తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు వైయస్సార్‌సీపీ చిలకలగెడ్డలో ప్రారంభించిన

## అరుకు ఎమ్మెల్యే చెట్టి ఫాల్గుణ

అనంతగిరి (విజయభాను న్యూస్) : ఓ వైపు. చిన్న కుమారుడు పెళ్లి పనులు, మరో వైపు భారీ వర్షం కురుస్తున్నప్పటికి ప్రభుత్వం ఆదేశాలను అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ గౌరవించి, గడపగడపకు వైఎస్సార్ సీపీ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండలంలోని చిలకలగెడ్డ పంచాయతీ కేంద్రంలో గడపగడపకు వై ఎస్ ఆర్ సి పి కార్యక్రమాన్ని అరకు ఎమ్మెల్యే చెట్టి పాల్గుణ ప్రారంభించారు. ప్రభుత్వం ఈ మూడేళ్ళలో ప్రభుత్వం అమలు చేసిన పథకాలు ఇంటింటికీ వెళ్లి అడిగితెలుసుకొన్నారు. అమ్మఒడి, చేయూత, పట్టాలు పంపిణీ, జగనన్న విద్య దీవెన, వసతి దీవెన, నవరత్న పథకాలపై ప్రజలు సంతృప్తి వ్యక్తం చేశారు. అనంతరంసచివాలయంలో పనితీరుపై ప్రజలకు నుంచి అడిగితెలుసుకొని, సిబ్బంది అందుబాటులో ఉంటూ అర్హతగల ప్రతి కుటుంబానికి సంక్షేమ పథకాలు అందాలని, ప్రభుత్వం అమలు చేసిన పథకాలు పై అవగాహన కల్పిస్తూ, కుటుంబానికి ఇప్పటి వరకు పథకాలు ప్రభుత్వం అందించింది అనేదానిపై అవగాహన కల్పించాలన్నారు. సమస్యలపై ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. ఈ



కార్యక్రమంలో ఎంపీపీ శెట్టి నిలవేణి, ఎంపీడీఓ నగేష్, ఎస్టీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శెట్టి గంగాధర్ స్వామి, మండల పార్టీ అధ్యక్షుడు ఆనంద్, కో ఆప్షన్ సభ్యుడు మదీనా తదితరులు పాల్గొన్నారు,

# డాక్టర్ వి.ఎస్.కృష్ణ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో

# ఘనంగా జగనన్న విద్యా దీవెన మూడవ త్రైమాసిక ఉత్సవాలు



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : డాక్టర్ వి ఎస్ కృష్ణ ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాల లో జగనన్న విద్యా దీవెన మూడవ త్రైమాసిక ఫీజు చెల్లింపు సంబంధించిన నియోజకవర్గ స్థాయి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని నిర్వహించిన ప్రిన్సిపాల్ డాక్టర్ విజయబాబు గారు మాట్లాడుతూ కళాశాల చెందిన 20 21 మంది విద్యార్థిని విద్యార్థులకు ఈ విద్య దీవెన పథకం కింద 23,63,885/- రూపాయలను వారి యొక్క తల్లుల ఖాతా కు ప్రభుత్వం జమచేసిన దని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన గౌరవనీయులు ఎమ్మెల్సీ అయినా శ్రీ సి.హెచ్ వంశీకృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ విద్యార్థుల చదువు సక్రమముగా కొనసాగడానికి ఈ పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఎన్ని అడ్డంకులు కలిగినా, కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా, భవిష్యత్తు దృష్టిలో వుంచుకొని, సంక్షేమ పథకాలు అమలు చేస్తున్న జగన్ మోహన్ రెడ్డికి ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిధిగా విచ్చేసిన విఎంఆర్ డి ఎ చైర్ పర్సన్ అక్కరమాణి విజయనిర్మల మాట్లాడుతూ తను ప్రభుత్వ కళాశాల విద్యార్థినని తెలియజేస్తూ విద్యార్థిని విద్యార్థులు ప్రభుత్వ కళాశాలలో ఉన్నటువంటి అన్ని సదుపాయాలను వినియోగించుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు, మరియు కళాశాల అభివృద్ధికి తన వంతు సహాయం సహకారం అందిస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి ప్రత్యేక అతిథిగా విచ్చేసిన ఏపీఐఐసీ డైరెక్టర్ శ్రీ యమ్. అప్పారావు గారు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో ఉన్న మెరుగైన వసతులను వినియోగించుకొని విద్యార్థులు పై చదువులకు కు జగనన్న విద్యా దీవెన పథకం ఎంతగానో ఉపయోగపడుతుందని తెలియజేశారు. కళాశాల విద్యార్థి విద్యార్థులు మాట్లాడుతూ జగనన్న విద్య దీవెన పథకం తమ భవిష్యత్తుకు బంగారు బాట వేస్తుందని మరియు సక్రమముగా తల్లుల ఖాతాలకు జమ అవుతుందని ఆనందాన్ని తెలియజేశారు.



ఈ పథకం ప్రవేశపెట్టిన అందుకుగాను గౌరవ ముఖ్యమంత్రి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమమునకు వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సి వి ఎస్ ఎస్ శాస్త్రిగారు, డాక్టర్ లత గారు, డాక్టర్ పోల ఉమామహేశ్వర గారు, డాక్టర్ సిహెచ్ విష్ణు మూర్తి, డాక్టర్ జి రాజశేఖర్ పాల్గొన్నారు. జగనన్న విద్యా దీవెన కమిటీ సభ్యులైన డాక్టర్ పి జయ, డాక్టర్ టి యం ఏ నివేదిత, డాక్టర్ జి రాజ్ కుమార్, సిహెచ్ విసాయి కృష్ణ గారు మరియు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆసని తుఫాన్ వలన గ్రామంపై జారీ పడుతున్న రోడ్డును పర్యటించి పరిశీలిస్తున్న

## అనంతగిరి జడ్పీటీసీ దీసరి గంగరాజు





అనంతగిరి(విజయభాను న్యూస్) : మండల కేంద్రం మండల కార్యాలయం వీధికి ఆనుకొని ఆసని తుఫాన్ వలన గ్రామంపై జారీ పడుతున్న రోడ్డును పర్యటించి పరిశీలిస్తున్న అనంతగిరి జడ్పీటీసీ దీసరి.గంగరాజు. ఈ సందర్భంగా దీసరి.గంగరాజు మాట్లాడుతూ కూలి పోతున్న రోడ్డు గోడలను పరిశీలిస్తున్న జడ్పీటీసీ దీసరి.గంగరాజు, మరియు గ్రామంలో ప్రజలుఅనంతగిరి మండల తహశీల్దార్ ఎమ్.వి.ప్రసాద్ గారికి పిర్యాదు చేయడం జరిగింది అనంతగిరి మండల కేంద్రం మండల కార్యాలయ వీధికి సమీపంలో ఆసని తుఫాన్ ఉధృతంగా ఉండడంతో రియల్ ఎస్టేట్ ప్రైవేట్ వ్యక్తులు వీధికి ఆనుకొని నిర్మించిన రోడ్డు బీటలు వారుతూ గోడలు కూలి గ్రామానికి ప్రమాదకారంగా ఉన్నది. కొత్తగా వేసిన రోడ్డు మట్టి గోడలు లూజుగా అంతంతమాత్రంగానే ఉండడంతో గ్రామంలో నివాసం ఉంటున్న ఆవీధిలో ప్రజలు బయభ్రాంతులతో ఇల్లులను ఖాళీ చేసి వేరే వీధులకు తరలి పోతున్నారు.మండల తహశీల్దార్ ఈ విషయంపై...

విచారణ జరిపి అక్రమ దారులపై చర్యలు తీసుకోవాలని,రోడ్డు గోడ ప్రమాదానికి గురి కాకుండా ప్రణానష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని ఛెప్పడం. జరిగింది.ఈ పర్యటన కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి సోమేల.నాగులు,టిడిపి నాయకుడు మోస్య. రంజిత్ గిరిజన సంఘం నాయకులు పాంగి.రవీంద్ర, బడిమేల.శేఖర్, బడ్నాయిన.రవి, నందుల.మోసే ,కిల్లో. వెంకటరావు, ప్రజలు పాల్గొన్నారు.

# జాతీయ సమైక్యత శిబిరానికి ఏయూ విద్యార్థులు

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి

ఏయూ (విజయభాను న్యూస్ ): ఆంధ్రవిశ్వవిద్యాలయం జాతీయ సేవా పథకం వలంటీర్లు తెలంగాణలో నిర్వహిస్తున్న జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారు. వీరిని బుధవారం తన కార్యాలయంలో వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి అభినందించారు. ఈ నెల 14 నుంచి 20వ తేదీ వరకు నిర్వహించే జాతీయ సమైక్యత శిబిరంలో ఏయూ విద్యార్థులు రంజిత్ ఆనంద్, మహేష్, ప్రసన్న కుమారి, నీహారికలు పాల్గొని ఏయూకు ప్రాతినిధ్యం వహిస్తారు. శిబిరానికి ఎంపికైన విద్యార్థులను వీసీ పి.వి.జి.డి ప్రసాద రెడ్డి తన కార్యాలయంలో అభినందించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త ఆచార్య ఎస్.హరనాథ్ పాల్గొన్నారు.




# పెళ్లి రోజే వరుడు ఆత్మహత్య



ములగాడ (విజయభాను న్యూస్): పెళ్లి చేసుకొని నిండు నూరేళ్లు సుఖ సంతోషాలతో దాంపత్య జీవితం అనుభవించాల్సిన పెళ్ళికొడుకు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. సాయంత్రం పెళ్లిపీటలెక్కి వధువు మెడలో మేళ తాళాలు మధ్య అర్చకుల ఆశీర్వచనాలతో తాళి కట్టవలసిన వరుడు ఫ్యాన్ ఉక్కు కి ఉరి పోసుకొని ఆత్మహత్య కు పాల్పడి వధువుకు, కన్న తల్లితండ్రులకు కన్నీటిని మిగిల్చాడు . మల్కాపురం పోలీస్ స్టేషన్ పరిధిలోని జై ఆంధ్ర కాలనీలో బుధవారం ఈ విషాద ఘటన చోటు చేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం .....పశ్చిమ నియోజకవర్గం జీవీఎంసీ 63వ వార్డ్ మల్కాపురం జై ఆంధ్ర కాలనీ లో పాకి వెంకటేశ్వరరావు కుటుంబంతో నివాసం ఉంటున్నాడు. ఆయనకు భార్య వేంకటలక్ష్మి తో పాటు ఒక కుమారుడు కుమార్తె ఉన్నారు. కుమారుడు దినేష్ కు బుధవారం ఇంటి వద్ద పెళ్లి జరగవలసి ఉండగా ఇంట్లోనే ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. విషయం తెలుసుకున్న తల్లితండ్రులు కన్నీరు మున్నీరయ్యారు . విషయం తెలుసుకున్న మల్కాపురం పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం కెజిహెచ్ కు తరలించారు. కేసునమోదు చేసి దర్యాప్తు చేపట్టినట్లు , ఆత్మహత్య కు గల కారణాలు తెలియాల్సి ఉందని పోలీసులు తెలిపారు.

# గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం విజయవంతం చేయండి

## - సచివాలయ సిబ్బంది సూచన చేసిన కేకే రాజు




సీతమ్మధార (విజయభాను న్యూస్): విశాఖ ఉత్తర నియోజకవర్గం లో గురువారం నుండి నిర్వహించనున్న గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది అందరూ సమిష్టిగా విజయవంతం చేసి చేయాలని విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త , రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ సూచించారు. ఈ మేరకు ఉత్తర నియోజకవర్గ అ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో ఏర్పాటుచేసిన సమావేశంలో కేకే రాజు మాట్లాడుతూ ప్రభుత్వం గత మూడు సంవత్సరాల నుండి ప్రజలకు అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు తెలియజేసే విధంగా గడపగడపకు వెళ్లి మన ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు వాటి వివరాలు మరియు ఇంకా మన ప్రభుత్వం చేపట్టబోయే పథకాల గురించి వివరించాలని, అలాగే స్థానిక సమస్యలను గుర్తించి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని ఈ సందర్భంగా కె.కె. రాజు సూచించారు. ఈ సమావేశంలో జీవీఎంసీ డిప్యూటీ మేయర్ కటుమూరి సతీష్, ఫ్లోర్ లీడర్ బాణాల శ్రీనివాస రావు, కార్పొరేటర్ లతో పాటుగా వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు, సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రెడ్.ఎఫ్.ఎమ్ సాహొూ సన్రైజర్స్ కి కలెక్టర్ అభినందనలు




నెల్లూరు (విజయభాను న్యూస్): సన్ రైజర్స్ హైదరాబాద్ టీం ప్రారంభించి పది సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జట్టు యజమాన్యం,రెడ్ ఎఫ్.ఎం సంయుక్తంగా సాహొూ సన్ రైజర్స్ కార్యక్రమాన్ని బుధవారం కలెక్టర్ క్యాంప్ ఆఫీస్ లో నిర్వహించారు. కోవిడ్ సమయంలో వివిధ రంగాలలో ప్రజలకోసం నిస్వార్ధంగా పనిచేసిన పదిమంది కోవిడ్ వారియర్స్ ని జిల్లా కలెక్టర్ కె.వి.ఎన్.చక్రధర బాబు ముఖ్యఅతిథిగా పాల్గొని వారిని అభినందిస్తూ ప్రత్యేక జెర్సీతో సత్కరించారు. ఇందులో రూడ్స్ చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ షేక్.రసూల్, పి.ఎం.పి అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షులు శాఖవరపు వేణుగోపాల్, రెడ్ క్రాస్ సొసైటీ సీనియర్ స్టేట్ కోఆర్డినేటర్ జి.వి.రవికుమార్, రీసెర్చ్ సైంటిస్టు బి.గిరిధర్, పాపులర్ ఫ్రంట్ ఆఫ్ ఇండియా షేక్ షఫీ, మున్సిపల్ వర్కర్ జె.చెంచయ్య,సెక్యూరిటీ గార్డు భాస్కర్, సోషల్ వర్కర్స్ సునీల్, బి.మహేష్ రెడ్డి లకు వారిపేర్లతో ముద్రించిన టీ షర్టు లను కలెక్టర్ అందజేశారు.ఈ కార్యక్రమంలో రెడ్ ఎఫ్.ఎం క్లస్టర్ హెడ్.శ్రీధర్,ప్రోగ్రామ్ ప్రొడ్యూసర్ మరియు ఆర్.జె బాలు, ఆర్జేబియంకె,ఆర్.జె ప్రశాంతి తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం

## - ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి

గాజువాక (విజయభాను ): పేదల సంక్షేమమే రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్ మోహన్ రెడ్డి ధ్యేయం. అని గాజువాక ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి అన్నారు . గాజువాక నియోజక వర్గం జీవీఎంసీ 64 వ వార్డ్ గంగవరం లో వార్డ్ వైసీపీ ఇంచార్జి ధర్మాల శ్రీనివాసరావు, గాజువాక వైసీపీ ఇంచార్జ్ తిప్పల దేవన్ రెడ్డి ఆధ్వర్యంలో గడప, గడపకి ప్రభుత్వం కార్యక్రమం లో భాగంగా లబ్ధిదారులు కు పట్టాలను ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే తిప్పల నాగిరెడ్డి మాట్లాడుతూ దేశంలో ఏ రాష్టం లో లేని విధంగా 32లక్షల 75,000 వేల ఇల్లులు ఇచ్చిన ఘనత సీఎం జగన్ మోహన్ రెడ్డికే దక్కుతుందని అన్నారు. ప్రజలకు, ప్రభుత్వానికి వారిది గా ఉండేందుకు సుమారు లక్ష 70,000 వేల వాలంటీర్ ఉద్యోగాలను కల్పించారని, ప్రజలు జీవీఎంసీ, ఎమ్మార్వో, కార్యాలయలు చుట్టూ తిరిగే పని లేకుండా సచివాలయలను ఏర్పాటు చేసారని అన్నారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమాలు ప్రజలకు అందుతున్నాయో లేదో తెలుసుకునేందుకు గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమాన్ని చేపడుతున్నామని అన్నారు.

ఈ కార్యక్రమంలో గాజువాక ఇంచార్జి తిప్పల దేవన్ రెడ్డి, నూకరాజు, కదిరి సత్తయ్య, రోజా రాణి, కారి గోపి, మాధ అప్పారావు, సలీం,పేర్ల నూకరాజు, తదితరులు పాల్గొన్నారు.



# రహదారులపై సీఎం వైఎస్ జగన్ సమీక్ష..

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తాడేపల్లిలోని సీఎం క్యాంపు కార్యాలయంలో రహదారులపై సమీక్ష చేపట్టారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం ముత్యాలనాయుడు, ఆర్ అండ్ బి మంత్రి దాడిశెట్టి రాజా, సంబంధిత శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా సీఎం వైఎస్ జగన్ కీలక నిర్ణయాలు తీసుకున్నారు.

సమీక్షలో సీఎం జగన్ మాట్లాడుతూ..‘‘రాష్ట్రంలో రోడ్లన్నింటినీ బాగు చేయడానికి ప్రభుత్వం చాలా ప్రణాళికబద్ధంగా పనిచేస్తోంది. ఒక పద్ధతి ప్రకారం అభివృద్ధి చేసుకుంటూ ముందుకుసాగుతోంది. దీనికోసం ప్రభుత్వం, అధికారులు చాలా కష్టపడుతున్నారు. పళ్లున్న చెట్టుకే రాళ్ల దెబ్బలు అన్నట్టుగా మనపై విమర్శలు చేస్తున్నారు, వక్రీకరణలు చేస్తున్నారు. వీటిని చాలెంజ్‌గా తీసుకుని ఎక్కడా గుంతల్లేని విధంగా రోడ్లను తయారు చేయాలి. ఏడాదిలోగా రోడ్ల విషయంలో గణనీయ ప్రగతి కనిపించాలి. ఆర్ అండ్ బీ రోడ్లను బాగుచేయడం కోసం దాదాపుగా రూ. 2,500 కోట్లు ఖర్చు పెడుతున్నాం. పీఆర్ రోడ్ల కోసం సుమారు రూ.1072.92 కోట్లు ఖర్చుచేస్తున్నాం.

రోడ్ల విషయంలో వక్రీకరించడానికి ప్రతిపక్షాలు, వాటికి సంబంధించిన మీడియా అనేక ప్రయత్నాలు చేస్తున్నాయి. ప్రతీ జిల్లాలో గతంలో ఎంత ఖర్చు చేశారు ఇప్పుడు ఎంత ఖర్చు చేస్తున్నాం. అన్నదానిపై వివరాలను ప్రజల ముందు ఉంచండి. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ రోడ్లు.. ఇలా అన్ని విషయాల్లో గతంలో ఎంత ఇప్పుడు ఎంత ఖర్చు చేశామో ప్రజలకు వివరాలు అందించండి. గతంలో రోడ్లు ఎలా ఉన్నాయి. బాగుచేసిన తర్వాత ఎలా ఉన్నాయి.. నాడు - నేడు పేరుతో ఫొటోగ్యాలరీ ఏర్పాటు చేయండి.

బ్రిడ్జిలు పూర్తై అప్రోచ్ రోడ్లు లేనివి, పెండింగ్ బ్రిడ్జిలు, ఆర్వోబీలు.. ఇవన్నీ కూడా పూర్తి చేయడంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలి. యుద్ధ ప్రాతిపదికిన దీని మీద దృష్టిపెట్టాలి. వచ్చే ఏడాదిలోగా ఇవి పూర్తికావాలి. రోడ్ల నిర్మాణంలో నాణ్యత చాలా ముఖ్యమైనది, నాణ్యత కచ్చితంగా పాటించాల్సిందే. నిర్దేశించిన ప్రమాణాల ప్రకారం రోడ్లు వేయాలి. ఉమ్మడి వైఎస్సార్ జిల్లా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో నివర్ తుపాను కారణంగా దెబ్బతిన్న బ్రిడ్జిలు, కల్వర్టుల శాశ్వత పరిష్కారంపై దృష్టిపెట్టాలి’’ అని స్పష్టం చేశారు.

**ఏపీలో రోడ్ల సంబంధిత అభివృద్ధిపై వివరించిన అధికారులు..**



1. 7,804 కి.మీ. మేర ఆర్ అండ్ బీ రోడ్లుకు మరమ్మతులు. దీనికోసం దాదాపుగా రూ.2,500 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం. 1,168 పనుల్లో రూ. 947 కోట్ల విలువైన 522 పనులు ఇప్పటికే పూర్తి. సుమారు రూ.900 కోట్ల బిల్లులు చెల్లింపు. వర్షాకాలంలోగా పూర్తిచేయడానికి యుద్ధప్రాతిపదికన పనులు. ఎప్పటికప్పుడు బిల్లులు చెల్లింపు.

2. నిడా -1 కింద 233 రోడ్లు, బ్రిడ్జిల పనులు. దీని కోసం రూ.2,479 కోట్లు ఖర్చు చేస్తున్న ప్రభుత్వం. ఇప్పటికే రూ.2వేల కోట్లు ఖర్చు. ఆగస్టు నాటికి ఫేజ్-1 పనులు పూర్తిచేసేలా అడుగులు.

నిడా-2 కింద 33 ఆర్వోబీ పనులు. దీని కోసం దాదాపు రూ.816.51 కోట్లు ఖర్చు చేయడానికి ప్రణాళిక సిద్ధం. డిసెంబర్ నుంచి పనులు ప్రారంభించనున్న ప్రభుత్వం.

3. కొత్తగా 38 ఆర్వోబీల పూర్తికి రూ. 2,661 కోట్లు ఖర్చుచేస్తున్న ప్రభుత్వం.

4. నివర్ తుఫాను కారణంగా ఉమ్మడి వైఎస్సార్ జిల్లా, చిత్తూరు, నెల్లూరు జిల్లాల్లో దెబ్బతిన్న బ్రిడ్జిలు తదితర నిర్మాణాల కోసం దాదాపు రూ.915 కోట్లు ఖర్చు చేయనున్న ప్రభుత్వం. దీని కోసం కార్యాచరణ సిద్ధం చేస్తున్న ప్రభుత్వం.

5. ఎన్డీబీలో ఫేజ్-1 కింద 1,244 కి.మీ.ల కోసం రూ. 3,014 కోట్లు ఖర్చు. ఫేజ్ -1 కింద పనులు మే నెలాఖరు నాటికి ప్రారంభించనున్న ప్రభుత్వం.

ఎన్డీబీలో ఫేజ్-2 కింద 1,268 కి.మీ. కోసం రూ.3,386 కోట్లు ఖర్చు. డిసెంబరులో ఫేజ్-2 పనులు ప్రారంభించనున్న ప్రభుత్వం. మొత్తంగా ఎన్డీబీ రోడ్ల కోసం రూ.6,400 కోట్లు ఖర్చు. దీనికోసం మండల కేంద్రాల నుంచి జిల్లా కేంద్రాలకు వచ్చే రోడ్లను 2 లేన్లుగా విస్తరిస్తున్న ప్రభుత్వం.

6. జాతీయ రహదారుల విస్తరణలో భాగంగా 99 పనులు. రాష్ట్రంలో ఉన్న అన్ని నేషనల్‌హైవేలను కనీసంగా 10 మీ. వెడల్పుతో అభివృద్ధి చేయనున్న ప్రభుత్వం. మొత్తంగా 3079.94 కి.మీ. మేర విస్తరణకోసం రూ.రూ.30వేల కోట్లు ఖర్చు. ఇప్పటికే రూ.2041 కోట్లు ఖర్చు చేసిన ప్రభుత్వం.

7. రాష్ట్రాల అనుసంధానం కోసం మరో 6 ప్రాజెక్టులు. 2,157 కి.మీ నిడివి ఉన్న రోడ్ల ప్రాజెక్టుల కోసం రూ. 15,875 కోట్లు ఖర్చు. ఈ పనుల్లో భాగంగా బెంగుళూరు-చెన్నై, చిత్తూరు-చెన్నై, రాయ్‌పూర్-విశాఖపట్నం, షోలాపూర్ కర్నూల్, హైదరాబాద్ విశాఖపట్నం, నాగ్‌పూర్ విజయవాడ రహదారుల అభివృద్ధి.

8. రాష్ట్రంలో మరో 7 జాతీయ రహదారుల నిర్మాణానికి డీపీఆర్‌లు సిద్ధం. వీటికి ఏడాదిలోగా భూ సేకరణ పనులు పూర్తిచేసి పనులు ప్రారంభించడానికి సిద్ధమవుతున్న అధికారులు. 3,004 కి.మీ. నిడివి ఉన్న ఈ రహదారుల కోసం దాదాపు రూ. 41,654 కోట్లు ఖర్చు. బెంగుళూరు, విజయవాడ, ఖమ్మం దేవరపల్లి, మదనపల్లె పీలేరు, రేణిగుంట నాయుడుపేట, ముద్దనూరు బి.కొత్తపల్లి గోరంట్ల, తాడిపత్రి ముద్దనూరు, మైదుకూరు పోరుమామిళ్ల సీతారాంపురం మాలకొండ - సింగరాయకొండ రోడ్లు జాతీయ రహదారులగా అభివృద్ధి.

ఇవికాక పంచాయతీరాజ్ రోడ్లను రూ.1072.92 కోట్లతో బాగుచేస్తున్న ప్రభుత్వం. 2019 నుంచి 2022 వరకూ మొత్తంగా 3,705 కి.మీ మేర

పంచాయతీరాజ్ రోడ్ల కొత్త కనెక్టివిటీ, అపగ్రేడేషన్ కోసం రూ. 2131 కోట్లు ఖర్చుచేసిన ప్రభుత్వం. ఇవికాకుండా 444 కి.మీ మేర బీటీ అప్రోచ్ రోడ్ల కోసం ప్రభుత్వం రూ.308 కోట్లు ఖర్చు చేసింది.

# అభివృద్ధి పనుల పై నగర మేయర్ తో కమిషనర్ సమీక్ష



విశాఖపట్నం(విజయభాను న్యూస్) : నగరంలో అభివృద్ధి జరుగుచున్న వివిధ పనుల పురోగతిపై నగర మేయర్ గొలగాని హరి వెంకట కుమారి తో జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మిశ సమీక్షించారు. ఈ సందర్భంగా వారిరువురు ‘‘కాఫీ విత్ కార్పొరేటర్లు’’ కార్యక్రమంలో కార్పొరేటర్లచే వార్డులలో చేయవలసిన పనుల జాబితా ఆధారంగా జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రత్యేక దృష్టి సారించి నివేదిక తయారు చేయాలని చర్చించుకున్నారు. గత ఆర్థిక సంవత్సరం ప్రతి వార్డుకు ఒక కోటి యాభై లక్షల రూపాయల చొప్పున అభివృద్ధి కార్యక్రమాలకు కేటాయించడం జరిగిందని, వాటి పనులు వివిధ దశలలో ఉన్నాయని కమిషనర్ మేయర్ కు వివరించారు. నగరంలో పేదలకు అందించే ‘‘టిడ్కో’’ ఇళ్ల నిర్మాణంపై వారిరువురు చర్చించారు. ముఖ్యంగా నగర పరిధిలో 24,192 ఇళ్ల నిర్మాణం చేపట్టడం జరుగుతుందని, వాటిలో 4,856 ఇళ్ళు పూర్తయ్యాయని వాటి రిజిస్ట్రేషన్, బ్యాంకు లింకేజీ పనులు పూర్తవుతున్నాయని, త్వరలోనే వాటిని లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని కమిషనర్ వివరించారు.

బంగాళాఖాతంలో ఏర్పడిన ‘‘ఆసని’’ తుఫాన్ ఎదుర్కొనేందుకు యంత్రాంగం అంతా సిద్ధంగా ఉందని ప్రతి జోన్ లో కాల్ సెంటర్ ఏర్పాటు చేయడం జరిగిందని, లోతట్టు ప్రాంత ప్రజలు, తీరప్రాంత ప్రజలను కొండవాలు ప్రాంత ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తున్నామని, ముంపుకు గురయ్యే ప్రాంతాలను గుర్తించి వారికి అన్ని సదుపాయాలతో షెల్టర్లు అన్ని జోన్లలో ఏర్పాటు చేయడం జరిగిందని కమిషనర్ మేయర్ వివరించారు.

# గడపగడపకు వైసీపీ ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి... ఎమ్మెల్యే భాగ్యలక్ష్మి..




అల్లూరిజిల్లా. (విజయభాను)పాడేరు :ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న గడప గడపకు వైఎస్సార్సీపీ కార్యక్రమం బుధవారం పాడేరు మండలం మినుములూరు గ్రామంలో శాసనసభ్యురాలు కొట్టగుల్లి.భాగ్యలక్ష్మి ఆధ్వర్యంలో ప్రారంభించారు .కార్యక్రమంలో భాగంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ట్రైకార్ చైర్మన్ సతక.బుల్లిబాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలు అమలు గురించి మినుములూరు గ్రామస్థులకు వివరించారు. గిరిజన ప్రజలకు సచివాలయ వ్యవస్థ ద్వారా అందుతున్నాయా లేదా అని ఆరా తీశారు. జగన్ అన్న పాలన పై గిరిజనులు సంతృప్తి వ్యక్తం చేశారు.వచ్చే 2024 ఎన్నికల్లో కూడా వైసీపీని గెలిపించాలని కోరారు. జగనన్న గిరిజనుల పక్షపాతిగా గిరిజనులకు మెరుగైన విద్య వైద్యం అందించేందుకు చర్యలు చేపడుతున్నామని నవరత్నాలు ప్రజలలో చేరువ చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాడేరు ,జి.మాడుగుల మండలాల జడ్పీటీసీలు,పాడేరు ఎంపీపీ ,వైస్ ఎంపీపీ,పాడేరు సిగ్మెంట్ ఎంపీటీసీలు, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# గుర్తు తెలియని మృతదేహం లభ్యం



గాజువాక (విజయభాను న్యూస్ ): గాజువాక పోలీస్టేషన్ పరిధిలోని కొత్త గాజువాక పెట్రోల్ బంకు పక్కన గుర్తు తెలియని మృతదేహం బుధవారం లభ్యమైంది. సమాచారం మేరకు సంఘటనా స్థలానికి గాజువాక పోలీసులు చేరుకొని కేసు నమోదు చేసి ఈ మృతదేహం ఎవరిదా అని కోణంలో దర్యాప్తు చేస్తున్నారు. ఎవరైనా హత్య చేసారా ,లేక ప్రమాదవశాత్తు మృతి చెందాడా అనే కోణం లో దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు .

# అందుకే డ్రగ్స్ సరఫరాకు విజయవాడను ఎంచుకున్నారు

## డీసీపీ



విజయవాడ : విజయవాడ డ్రగ్స్ ప్యాకెట్ కొరియర్ ఘటనకు సంబంధించి పోలీసులు చెన్నైకి చెందిన అరుణాచలం అనే వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. ఇటీవల నగరం నుంచి కొరియర్ ద్వారా ఆస్ట్రేలియాకు ఎఫిడ్రిన్ అనే డ్రగ్‌ను పంపిన ఘటనకు సంబంధించి నిందితులను ఇవాళ మీడియా ముందు ప్రవేశపెట్టిన డీసీపీ మేరీ ప్రశాంతి.. వివరాలను వెల్లడించారు. విజయవాడ నుంచి కొరియర్ చేసిన అరుణాచలాన్ని చెన్నైలో అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. రూ.45లక్షల విలువైన స్మగుల్డ్ గూడ్స్ రవాణా చేస్తూ దొరికినట్లు వివరించారు. చెన్నై బర్మా బజారులో అరుణాచలం పని చేస్తాడని డీసీపీ చెప్పారు. నాలుగు బృందా లుగా ఏర్పడి నిందితుడిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు. ‘‘జాగ్రత్తలు తీసుకోవాలని కొరియర్ సంస్థల ను హెచ్చరి స్తున్నాం. గోపి సాయి ఆధార్ ఫోర్జరీ చేసి అరుణాచలం ఉపయోగిం చాడు. ఆధార్ ఫోర్జరీపై విజయవాడ పోలీసులకు గోపి సాయి ఫిర్యాదు చేశాడు. నిందితుడు అరుణాచలాన్ని ఫోర్జరీ కేసులో అరెస్ట్ చేశాం.

డ్రగ్స్ కేసు మొత్తాన్ని బెంగళూరు కస్టమ్స్ అధికారులు విచారణ చేస్తున్నారు. చెన్నై నుంచి డ్రగ్స్ తీసుకొచ్చి విజయవాడ నుంచి కొరియర్ ద్వారా సప్లై చేశారు. విజయవాడ నుంచి కొరియర్ ద్వారా మాత్రమే పంపారు. మరో ఇద్దరి పాత్రపైనా విచారణ చేస్తున్నాం. విదేశాలకు విజయవాడ నుంచి కొరియర్ చేసే కార్యాలయాలపై ఇకపై తనిఖీలు చేస్తాం. చెన్నై నుంచి కొరియర్ చేస్తే తెలిసిపోతుందని విజయవాడను ఎంచుకున్నారు’’ అని డీసీపీ మేరీ ప్రశాంతి వివరించారు.

# అప్పుడే పుట్టిన శిశువును రైలు టాయిలెట్‌లో వదిలి వెళ్లిన మహిళ



విశాఖపట్నం : విశాఖలో ధన్‌బాద్- అలిప్పి ఎక్స్‌ప్రెస్ రైళ్లో నవజాత శిశువును వదిలేసిన ఘటన కలకలం చేసింది. ఈ ఎక్స్‌ప్రెస్ రైలులో గుర్తుతెలియని మహిళ ప్రసవించింది. బీ1 బోగీ టాయిలెట్ వాష్ బేసిన్‌లో మగశిశువును తల్లి విడిచి వెళ్లిపోయింది. ఏడుపు వినిపించడంతో అక్కడే విధుల్లో ఉన్న ఆర్పీఎఫ్ సిబ్బంది శిశువును కాపాడారు. మెరుగైన వైద్యం కోసం రైల్వే ఆస్పత్రికి తరలించారు. ప్రస్తుతం శిశువుకు వైద్యం అందిస్తున్నట్లు రైల్వే పోలీసులు తెలిపారు. అప్పుడే పుట్టిన శిశువును ఎవరు విడిచి వెళ్లారు అంశంపై పోలీసులు విచారణ చేపట్టారు.

# కైలాసపురం రోడ్డు వెడల్పుకు డిపిఆర్ సిద్ధం చేయండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి.లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : కైలాసపురం రోడ్డు వెడల్పు చేయుటకు ప్రస్తుతం ఉన్న మాస్టర్ ప్లాన్ ప్రకారం డిపిఆర్ సిద్ధం చేయాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బుధవారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా సీతమ్మధార నుండి కైలాసపురం మీదుగా మర్రిపాలెం మెయిన్ రోడ్ వద్ద గల మారిట్ హెూటల్ వరకు ఉన్న రోడ్డును ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, నెడ్ క్యాప్ చైర్మన్ కె కె రాజు, డిప్యూటీ మేయర్ కట్టమూరి సతీష్ తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ రోడ్డు వెడల్పు చేయుటకు మాస్టర్ ప్లాన్ ప్రకారం డిపిఆర్ సిద్ధం చేసి, అనంతరం పోర్ట్ ట్రస్ట్ యజమాన్యంతో మాట్లాడి రోడ్డు వెడల్పు చేయుటకు అన్ని చర్యలు చేపట్టాలని తెలిపారు. రోడ్డు వైడినింగ్ లో రోడ్డు వెడల్పు చేయుటలో ఎన్ని ఇళ్ళకు ఇబ్బంది వాటిల్లుతుందో పరిశీలించి ఒక నివేదిక ఇవ్వాలని పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. కైలాసపురం రోడ్డులో గోతులు అధికంగా ఉన్నందున ముందుగా ప్యాచ్ వర్క్ లు చేయించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. అనంతరం ఎన్జీవో కాలనీ నుండి పాలిటెక్నికల్ కాలేజ్ ప్రక్క రోడ్డు నుండి సూర్య నగర్-2 లోని హనుమాన్ టెంపుల్ వరకు రోడ్డు వైడినింగ్ చేపట్టాలని స్థానిక కార్పొరేటర్ అల్లు శంకర్ రావు తెలపగా, కమిషనర్ స్పందిస్తూ ఆ రోడ్డుకు డిపిఆర్ సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ పర్యటనలో డిప్యూటీ ఫ్లోర్ లీడర్ ఎ. శంకర్ రావు, కార్పొరేటర్లు వావిలపల్లి ప్రసాద్, రొయ్యి వెంకటరమణ, అనిల్ కుమార్ రాజు, జివిఎంసి ప్రధాన వైద్యాధికారి డాక్టర్ కెఎస్ఎల్ జి శాస్త్రి, జోనల్ కమిషనర్లు శివ ప్రసాద్, మల్లయ్య నాయుడు, పర్యవేక్షక ఇంజినీర్ శివప్రసాద్ రాజు, కార్యనిర్వాహక ఇంజనీర్లు, పట్టణ ప్రణాళిక అధికారులు, డి.ఇ.లు, ఎ.ఇ.లు తదితరులు పాల్గొన్నారు.





# సత్తెన్న పెండ్లి కొడుకాయెనే!



అన్నవరం (విజయభాను న్యూస్) : కాకినాడ జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రము అన్నవరం శ్రీ వీరవేంకట సత్యనారా యణ స్వామివారి వార్షిక కల్యాణోత్సవాలు బుధవారం ఘనంగా ప్రారంభమ య్యాయి.తొలి రోజున సత్య దేవుడు, అనంతలక్ష్మి అమ్మ వార్లు పెండ్లి కుమారుడు,పెండ్లి కుమార్తె లుగా దర్శనమిచ్చారు. సాయంత్రం నాలుగు గంటలకు అనివేటి మండపంలో సర్వాంగ సుందరంగా అలంకరించిన ప్రత్యేక వేదికపై నవ దంపతులైన సత్యదేవుడు,అనంతలక్ష్మి అమ్మవార్లను,మరో వేదికపై పెండ్లి పెద్దలైన సీతారాములను ఆశీనులు గావించి ప్రధానార్చకులు కోట. శ్రీను ఆధ్వర్యంలో విఘ్నేశ్వర పూజతో క్రతువు ప్రారంభించారు.అనంతరం స్వామి,అమ్మవార్లకు ఉల్లూకుల గౌరీపూజ నిర్వహించారు. ముత్తైదువులు పసుపుదంచి స్వామి,అమ్మవార్లకు నుదుటన తిలకం,బుగ్గన చుక్క పెట్టి పెండ్లి కుమారుడు,పెండ్లి కుమార్తెలుగా అలంకరించారు. వైదిక కార్యక్రమాలను నాగాభట్ల కామేశ్వరశర్మ, ముత్య సత్యనారాయణ,బ్రహ్మశ్రీ చామర్తి.కన్నబాబు తదితరులు నిర్వహించారు. చతుర్వేద పండితుల ఆశీర్వచనాల అనంతరం ప్రసాదాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మెన్ ఐ.వి.రోహిత్, ఈవో వేంద్ర.త్రినాథరావు,ఏసి రమేష్ బాబు,పీఆర్వో కొండలరావు, సూపరింటెండెంట్లు బలువు.సత్య శ్రీనివాస్, కోటమర్తి.సతీష్,పర్వత.నరేష్,ఐ.వి.రామారావు మరియు దేవస్థానం అధికారులు, సిబ్బంది, భక్తులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.



# ఏయూకు డిఎస్‌టి భారీ తోడ్పాటు

## వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి



ఆంధ్రవిశ్వవిద్యాలయానికి (విజయభాను న్యూస్) : భారత శాస్త్ర సాంకేతిక విభాగం(డిఎస్‌టి) భారీ తోడ్పాటును అందించనుంది. వర్సిటీలో ఇంక్లూజివ్ టెక్నాలజీ బిజినెస్ ఇంక్యుబేటర్ (ఐ-టిబిఐ) ఏర్పాటుకు రూ 5 కోట్లు నిధులను అందించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు బుధవారం ఏయూ అధికారులకు చేరాయి. నేషనల్ ఎక్స్‌పర్ట్ అడ్వయిజరీ కమిటీ(ఎన్ఇఏసి) సూచనలతో నిధి పథకంలో దీనిని మంజూరు చేస్తూ డిఎస్‌టి అధికారిక ఉత్తర్వులను జారీ చేసింది. ఇంక్యుబేషన్, ఇన్నోవేషన్‌ను ప్రోత్సహించే దిశగా ఏయూ ఇంజనీరింగ్ కళాశాలలో మౌళిక వసతుల కల్పన, స్టార్టప్స్‌ను ప్రోత్సహించడానికి ఇవి ఎంతగానో ఉపయుక్తంగా నిలవనున్నాయి.

ఆంధ్రవిశ్వవిద్యాలయానికి రూ 5 కోట్లు నిధులను డిఎస్‌టి మంజూరు చేయడం పట్ల ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. ఏయూలో ఇంక్యుబేషన్, స్టార్టప్ విధానాలను మరింత వేగవంతం చేయడానికి ఎక్కువ మంది యువతకు ఆవిష్కర్తలుగా, ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలుగా నిలపడానికి ఈ నిధులు ఎంతగానో ఉపయుక్తంగా నిలుస్తాయన్నారు. డిఎస్‌టి అందిస్తున్న సహకారం ఏయూకు మరింత ప్రోత్సాహాన్ని, తోడ్పాటును అందిస్తుందన్నారు.

కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య వి.క్రిష్ణమోహన్, చెయిర్ ప్రొఫెసర్ డాక్టర్ హనుమంతు పురుషోత్తం, ఏయూ ఇంక్యుబేషన్ సెంటర్ సిఈఓ రవి ఈశ్వరపు తదితరులు పాల్గొన్నారు.


# గీతం ప్రొఫెసర్‌లకు విదేశీ వర్సిటీల ఆహ్వానం



సాగర్‌నగర్ (విజయభాను న్యూస్) :గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ సైన్స్ లోని రసాయనిక శాస్త్ర విభాగంలో ఇద్దరు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లను సంయుక్త పరిశోధనలకు గాను ఫ్రాన్స్, దక్షిణాఫ్రికాలోని విశ్వవిద్యాలయాలు ఆహ్వానించాయని విభాగం అధిపతి మేజర్ డాక్టర్ బి.శ్రీనివాసరావు తెలిపారు. రసాయన శాస్త్ర విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ కె.రామోహనరావు ఫ్రాన్స్‌లోని మెటియర్స్ విద్యాలయంలో స్వల్పకాలిక పరిశోధన ప్రాజెక్టులో అక్కడి శాస్త్రవేత్తలతో కలిసి పనిచేస్తా రని పేర్కొన్నారు. అలాగే విభాగానికే చెందిన అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎమ్.సురేష్ దక్షిణాఫ్రికాలోని క్వాజులు నాటల్ విశ్వవిద్యాలయంలో స్కూల్ ఆఫ్ కెమిస్ట్రీ పరిశోధకులతో సంయుక్త అధ్యయనాలు జరుపుతారని తెలిపారు. అంతర్జాతీయ విద్యా సంబంధాలకు ఈ తరహా సంయుక్త పరిశోధనలు ఎంతో ఉపయోగ పడతాయని గీతం స్కూల్ ఆఫ్ సైన్స్ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ ఎమ్.శరత్‌చంద్రబాబు పేర్కొన్నారు. కాగా విభాగం అధ్యాపకులను గీతం వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె.శివరామకృష్ణ, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ డి.గుణశేఖరన్ అభినందించారు.

## సీఎం వైఎస్ జగన్ సమక్షంలో పార్టీలో చేరిన

# టీడీపీ, జనసేన నేతలు



అమరావతి (విజయభాను న్యూస్) : గుంటూరు జిల్లాలోని పొన్నూరులో టీడీపీ, జనసేన పార్టీలకు ఊహించిన షాక్ తగిలింది. రెండు పార్టీలకు చెందిన నేతలు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. సీఎం క్యాంపు కార్యాలయంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సమక్షంలో బుధవారం వారు పార్టీ కండువా కప్పుకున్నారు. పార్టీలో చేరిన వారిలో గుంటూరు జిల్లా జనసేన మాజీ అధ్యక్షుడు మాదా రాధాకృష్ణమూర్తి, గుంటూరు జిల్లా టీడీపీ మైనార్టీ సెల్ ఉపాధ్యక్షుడు సయ్యద్ సుభాని, మాజీ ఎంపీపీ కొండా శివనాగిరెడ్డి, పొన్నూరు మాజీ మున్సిపల్ చైర్‌పర్సన్ ఎం.షాలిని ఉన్నారు. ఇక, ఈ కార్యక్రమంలో పొన్నూరు ఎమ్మెల్యే కిలారి రోశయ్య కూడా పాల్గొన్నారు.

# అనధికార నిర్మాణాలను అరికట్టండి

## - జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ



విశాఖపట్నం (విజయభాను న్యూస్) : నగరంలో అనధికార నిర్మాణాలను అరికట్టాలని జివిఎంసి కమిషనర్ డాక్టర్ జి. లక్ష్మీశ పట్టణ ప్రణాళిక అధికారులను ఆదేశించారు. బుధవారం అయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా పట్టణ ప్రణాళిక అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంలో కమిషనర్ మాట్లాడుతూ నగరంలో అనధికార నిర్మాణాలను గుర్తించి వాటిని నిరోధించాలని అధికారులను ఆదేశించారు. భవన నిర్మాణ వ్యర్థాలను విచ్చల విడిగా రోడ్డు మార్జిన్లలో వేస్తున్నారని, వ్యర్థాలు వేస్తున్న వారిని గుర్తించి, వారికి వెయ్యకుండా అవగాహన కల్పించి, రోడ్డుపై ఎటువంటి అనుమతిలేకుండా సిమెంట్, ఇసుక, పిక్క వంటి భవన నిర్మాణ సామగ్రిని వేసే నిర్మాణ దారుల నుండి స్పాట్ ఫైన్స్ వసూలు చేయాలని, నగరంలో నిర్మిస్తున్న అనధికార కట్టడాలను గుర్తించి నివేదిక అందించాలని, అన్ని జోన్ లలో మాస్టర్ ప్లాన్ ప్రకారం అభివృద్ధి చేయవలసిన రోడ్డుల ప్లానులను సిద్ధం చేసి అందించాలన్నారు.

బిల్డింగ్ అప్లికేషన్ యాప్ లో బిల్డింగ్ ప్లానులు మరియు టిడిఆర్ ఫైల్స్ అధికంగా పెండింగులో కనిపిస్తున్నాయని, దిగివ స్థాయి అధికారి నుండి జోనల్ స్థాయి అధికారి వరకు ఏ స్థాయిలో ఎన్ని పెండింగ్ ఉన్నాయో వాటి రిపోర్ట్ ఇవ్వాలని ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారిని ఆదేశించారు. ఎల్ఆర్ఎస్ ఫైల్స్ రెండవ జోన్, ఆరవ జోన్ లో పెండింగ్ క్కువగా ఉన్నాయని, వాటిపై త్వరితగతిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో ప్రధాన పట్టణ ప్రణాళిక అధికారి ఎ. ప్రభాకర రావు, సిటీ ప్లానర్లు, ఎసిపిలు, టిపిఎస్ లు తదితరులు పాల్గొన్నారు.

# నారాయణ బెయిల్ పై కోర్టుకు వెళతాం

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి



అమరావతి (విజయభాను న్యూస్) : : కొన్ని విద్యాసంస్థలు ప్రభుత్వ ఉద్యోగులను వాడుకొని మాఫియా ముఠాలా మారాయని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. రాష్ట్రంలో పది పరీక్షల ప్రశ్నాపత్రాల లీకేజీ వ్యవహారంపై సజ్జల స్పందించారు. పరీక్ష ప్రారంభం కాగానే ప్రశ్నాపత్రాల ఫొటోలు తీసి కొందరికి పంపించారని చెప్పారు. ఈ వ్యవహారంలో మాజీ మంత్రి నారాయణ ప్రమేయం ఉండటం వల్లే పోలీసులు అరెస్టు చేసినట్లు పేర్కొన్నారు. విద్యా వ్యవస్థను నాశనం చేస్తున్న వారినే ప్రభుత్వం అరెస్టు చేసిందన్నారు. అమరావతిలో సజ్జల మీడియాతో మాట్లాడారు.

అరెస్టులో రాజకీయ కక్ష సాధింపు ఏమీ లేదు..

"నారాయణ సహా మరిన్ని విద్యా సంస్థలు ఫ్యాక్టరీల్లా తయారై విద్యా వ్యవస్థలో నేర సంస్కృతిని ప్రవేశపెట్టాయి.

VIJAYABHANU - Visakhapatnam
Editor : B. Chandra Sekhar, Printed and Published by him on behalf of **VIJAYABHANU PUBLICATIONS .,** Published and Printed at **VIJAYABHANU PRESS,** D.No. 9-3-17, Pithapuram Colony, Visakhapatnam - 530 003.
R.N.I. No. 32157/77. Postal Regd. No. J/VM-RNP/32 ⋆ Phone : 2564353, Fax : 0891-2569004 ⋆ e-mail: vijayabhanudaily@gmail.com